01ATP25F_01ATP25F.qxd 26-09-2025 PM 11:12 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శనివారం 27 సెప్టెంబర్ 2025 పేజీలు : 04

తాడిపత్రి డిపోను నెలలోగా తీర్చిదిద్దుతాం..!

- ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు వెల్లడి - పూర్తి కాకపోతే విలేకర్లను గుర్తు చేయమన్న ఎండీ

ప్రయాణ ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న ఆర్టీసీ యమ్‌డీ తిరుమలరావు

తాడిపత్రి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త: తాడిపత్రి డిపోలో అవసరమైన మరమ్మతులను నెలలోగా పూర్తిచేసి ప్రయాణికులకు పూర్తి సౌకర్యాలు అందుబాటులోకి తెస్తామని, ఆ సమయానికి పూర్తి కాకపోతే విలేకరులెవరైనా తన దృష్టికి తీసుకొని రావచ్చని ఆర్టీసీ ఎమ్‌డీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీశక్తి పథకం అమలు తీరు, ప్రయాణ ప్రాంగణాల్లో నెలకొన్న సమస్యలను పరిశీలించడంలో భాగంగా ఆయన శుక్రవారం తాడిపత్రి డిపోను, ప్రయాణ ప్రాంగణాన్ని పరిశీలించారు. బస్సులో ప్రయాణిస్తున్న స్త్రీలను, సాధారణ ప్రయాణికులను ఆర్టీసీ సేవల గురించి విచారించారు. రాయలసీమ జిల్లాల్లోని ఆర్టీసీ డిపోల సందర్శనలో భాగంగా కడప జిల్లాలోని మైదుకూరు, జమ్మలమడుగు డీపోలను సందర్శించామని, అనంతరం తాడిపత్రి డిపోను పరిశీలించగా ప్రయాణప్రాంగణంలో పెచ్చులూడుతున్నట్లు గమనించామని, ఇక్కడ అత్యవసరంగా చేపట్టాల్సిన మరమ్మతులకు సంబంధించిన పనులను మంజూరు చేశామని ఆయన అన్నారు. ఒక వారంలోగా పనులను ప్రారంభించి అక్టోబరు 2 లోగా పూర్తిచేస్తామని ఆయనతెలిపారు. ముఖ్యంగా మరో మూడు నాలుగు నెలల్లో 1,050 కొత్త ఎలక్ట్రికల్ బస్సులు రాష్ట్రానికి రానున్నాయని, అవి వచ్చే వరకు ఈ పథకాన్ని జీరో బ్రేక్‌డౌన్‌తో నడుపుతున్నామని ఆయన అన్నారు. గతంలో మహిళలు, పురుషుల నిష్పత్తి 40ః60 శాతం ఉండగా ప్రస్తుతం 63.37 శాతంగా ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని 129 ఆర్టీసీ డిపోలకు గానూ 60 డిపోల్లో 100 శాతానికి ఆక్యుపెన్సీ చేరుకుందని, మహిళలు స్త్రీశక్తి పథకాన్ని వినియోగించుకోవడం వల్ల ఆక్యుపెన్సీ బాగుందని, ఏపీలోని మహిళలు ఇతర రాష్ట్రాల మహిళల కంటే బాధ్యతాయుతంగా ఈ పథకాన్ని వినియోగించుకుంటున్నారని ఆయన వివరించారు. సహనం కోల్పోయిన మా ఆర్టీసీ సిబ్బంది అసహనం ప్రదర్శించినా మహిళలు సంయమనం పాటిస్తున్నారని, మేము కూడా మా సిబ్బందికి సహనం పాటించమని సూచిస్తున్నామని ఆయన అన్నారు. ఎలక్ట్రికల్ బస్సులు వచ్చేంత వరకు సేవలకు అంతరాయం లేకుండా చూస్తామని, ప్రయాణ ప్రాంగణాల్లో వసతులు కూడా మెరుగు పరుస్తామని ఆయన చెప్పారు. 1,050 ఎలక్ట్రికల్ బస్సులతో పాటు మరికొంత కాలానికి మరో 1,500 బస్సులు కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఘాట్‌రోడ్డులోని తిరుమల, తిరుపతికి ప్రస్తుతం 100 ఎలక్ట్రికల్ బస్సులు తిరుగుతుండగా మరో 200 బస్సులను కేటాయిస్తున్నట్లు ఆయన అన్నారు. ఎలక్ట్రిక్ ఏసీ బస్సుల్లో మహిళల ఉచితంగా ప్రయాణించే కాలం ఎంతో దూరం లేదనేది వాస్తవమని, సీటీ బస్సుల్లోనూ, పల్లెవెలుగుల్లోనూ ఎలక్ట్రికల్ బస్సులు రానున్నాయని ఆయన తెలిపారు. అనంతపురం జిల్లాలోని ఉరవకొండ, కళ్యాణదుర్గం, మడకశిర, రాయదుర్గం తదితర అన్ని డిపోలను గతంలోనే పరిశీలించామని, తాడిపత్రి ఒక్కటే మిగిలి ఉండటంతో ప్రస్తుతం పరిశీలించేందుకు వచ్చామని ఎమ్‌డీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఈడీఈ చెంగళరెడ్డి, డీపీటీవో శ్రీలక్ష్మి, డీఎమ్ మురళీధర్, కడప డీపీటీవో గోపాల్‌రెడ్డి, డిప్యూటీ సీఎమ్‌ఈ రమేష్‌బాబు, కర్నూలు ఈఈ వీవీ నాయుడు, డిప్యూటీ ఈఈ సురేంద్ర బాబు తదితరులు ఉన్నారు.

అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలు ప్రభుత్వ నిబంధనల మేరకే జరిగాయా...?

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త రాయలసీమలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యా లయంలో గతంలో మాజీ వైస్ ఛాన్స్ లర్ ఆధ్వర్యంలో ఈసీ అనుమతి లేకుండా ఎలాంటి నిబంధనలు పాటించకుండా 21 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లను నియమించింది ఇది వాస్తవమేనా? ఈ పోస్టుల అక్రమ నియమకాలపై అవకతవకలపై గత ప్రభుత్వంలో వేసిన జస్టిస్ హనుమంతు కమిటీ ఈ నియమకాలు చెల్లవని ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలు వాస్తవమేనా ? వీటిపై పూర్తి సమగ్ర విచారణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కోరారు. విజయవాడలోని శాసనసభ సమావేశాల సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్కేయూలో గతంలో జరిగిన తప్పిదాలపై ,మరియు పోస్టుల భర్తీ ,విద్యార్థులు ,బోధన సిబ్బంది సమస్య లపై అసెంబ్లీలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. గతంలో జరిగిన 21 అసిస్టెంట్ ప్రొ ఫెసర్ల నియామకాలు చెల్లవని జస్టిస్ హనుమంతు కమిటీ నివేదికలు ఇచ్చి నప్పటికీ ఈ పోస్టులను తిరిగి ఎలా రెగ్యులర్ చేశారో మీ ద్వారా ప్రభు త్వా న్ని కోరుతున్నాఅన్నారు. 20192024 మధ్యకాలంలో ఎలాంటి నియ మా నిబంధనలు పాటించకుండా ఇదే యూనివర్శిటీలో కొందరికి అసిస్టెంట్ ప్రొఫె సర్లను అసోసియేట్ ప్రొఫెసర్లగా ,అసోసియేట్ ప్రొఫెసర్లను ప్రొఫెసర్లగా పదోన్నతి కల్పించారు. వీటిపై ప్రభుత్వం తగిన విచారణ జరపాలని కోరారు. అలాగే అసోసియేట్ ప్రొఫెసర్‌గా నియమిం చాలి అంటే 90 పాయింట్లు కలిగి ఉండాలి. ప్రొఫెసర్ కు 120 పాయింట్లు కలిగి ఉండాలి. వీటికి ఒక ఇంటర్నల్ కమిటీను విసి ఆధ్వ ర్యంలో నియమించి ఆ కమిటీ ద్వారా ఈ పోస్టు ల్లో అర్హత కలిగిన వారికి సెలెక్ట్ చేసి ఆ తర్వాత వీరికి నియామక ఆర్డర్ ఇస్తారు.ఇవేవీ ఇందులో పాటించలేదనీ ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఏ నియమ నిబంధనలు పాటించకుండా ఈ పోస్టుల్లో ఏ విధంగా నియమించారో సమగ్ర వివరాలు వెల్లడించాలని ప్రభుత్వం ద్వా రా రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కోరారు.

ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ మం త్రి నారా లోకేష్ మాట్లాడుతూ గతంలో శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో జరిగిన నియామకాలపై మాకు అనేక ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అదే విధం గా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనివర్శిటీలో 3282 పోస్టులు ఖాళీగా ఉన్నాయని కొన్ని కోట్ల కేసులు ఉన్నందువల్ల కొంత ఆలస్యమైందనీ వీటికి వంద రోజుల లక్ష్యంగా ప్రణాళిక పెట్టుకొని వాటిని అధిగమించి యుద్ధ ప్రాతిపదికన పోస్టుల భర్తీ చేపడతామని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు.

పిజిఆర్ఎస్ ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు - కమిషనర్ బాలస్వామి

పిజిఆర్ఎస్ సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్,హాజరైన విభాగపు అధికారులు

అనంతపురం సెప్టెంబరు 26 ప్రభాతవార్త .ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ఫిర్యాదుల పట్ల క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని, నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటానని నగరపాలక సంస్థ కమిషనర్ బి.బాలస్వామి హెచ్చరించాడు. శుక్రవారం ఆయన కౌన్సిల్ సమావేశపు హాలులో నగరపాలక సంస్థ విభాగధిపతులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వాహించాడు. ఈ సమావేశంలో ఆయనమాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్)లో స్వీకరించే ఫిర్యాదులను నిర్ణీత గడువులోపు సమస్యలను స్పష్టంగా పరిష్కరించాలని అంతేగానీ ఏదోఒకటి పరిష్కరించినట్లు హడావిడిగా పరిష్కరించి మా దగ్గర ఏవి పిజిఆర్ఎస్ ఫిర్యాదులు లేవని చెప్పకూడదన్నాడు. సమస్యలపట్ల బాధ్యతాయుతంగా ఫిర్యాదుదారులు సంతృప్తికరంగా వుండాలని, సమయం దగ్గర పడేటపుడు హడావిడిగా పరిష్కరించినట్లు వుండకూడద న్నాడు. ప్రభుత్వం పిజిఆర్ఎస్ అమలు చేస్తున్నది సమస్యలను న్యాయమైన సమస్యలు ఎప్పటికపుడు పరిష 7రించాలన్న ధ్యేయమని, వీటి పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన కఠిన చర్యలు వుంటాయని కమిషనర్ హెచ్చరించాడు.

రౌడీయిజం చేస్తే పీడీ యాక్ట్, జిల్లా బహిష్కరణ

హెచ్చరించిన ఎస్‌పి

మీడియాతో మాట్లాడుతున్న ఎస్పి సతీష్ కుమార్

సమీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

హిందూపురం సెప్టెంబర్ 26 ప్రభాతవార్త రౌడీయిజం చేస్తే వారిని గుర్తించి పీడీ యాక్ట్ పెడతామని అవసరమైతే జిల్లా బహిష్కరణ చేస్తామని సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ హెచ్చరించారు ఎస్పీగా బాధ్యతలు తీసుకున్న తర్వాత తొలిసారిగా హిందూపురానికి శుక్రవారం విచ్చేశారు. ఈ సందర్భంగా స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గంజాయి రహిత జిల్లాగా మార్చుతామన్నారు. మత ఘర్షణలకు పాల్పడడం, సోషల్ మీడియాలో రెచ్చగొట్టేలా పోస్టు చేయడంపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తామని అదే సమయంలో తప్పు చేసేవాళ్లు పోలీసులను చూస్తే భయపడేలా చేస్తామన్నారు. స్థానిక సంస్థలు ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా పోలీసుల ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ఉందా అని ప్రభాతవార్త ప్రతినిధి ప్రశ్నించగా గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడిన వారి జాబితాలను తీసి ముందస్తుగా తగిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ వివరించారు. ఉండాల్సిన సంఖ్య కంటే తక్కువగా పోలీస్ సిబ్బంది ఉండటంతో హిందూపురం సబ్ డివిజన్ పరిధిలో నేరాల సంఖ్య అధికంగా ఉందని దీనిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారని ప్రశ్నించగా పోలీస్ రిక్రూట్మెంట్ జరుగుతున్నందున త్వరలోనే కొంతవరకైనా ఈ ప్రాంతంలో పోలీసుల నియామకం జరుగుతుందని అన్నారు. త్వరలోనే ఎస్ఐలను కానిస్టేబుల్ లను సత్యసాయి జిల్లాకు కేటాయించే అవకాశం ఉందని చెప్పారు. సిబ్బంది తక్కువ ఉందనే కారణం కాకుండా టెక్నాలజీని ఉపయోగించుకొని నైట్ విజన్ డ్రోన్లతో నేరాల నివారణకు ముందస్తు యాక్షన్ తీసుకుంటామన్నారు. సత్య సాయి జిల్లాలో అతిపెద్ద పట్టణమైన హిందూపురంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని చెప్పగా దీని పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమావేశంలో డిఎస్పి మహేష్, సిఐలు పాల్గొన్నారు. అంతకుముందు సూగూరు ఆంజనేయ స్వామి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి మసీదు, చర్చిలకు వెళ్లి మతపెద్దలతో మాట్లాడారు. పోలీస్ స్థానిక అధికారులతో సమీక్షలు నిర్వహించారు.

రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే పరిటాల సునీత విన్నపాలు

పలువురు మంత్రులను కలిసి వినతి పత్రాలు అందజేసిన సునీత
డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రి పెమ్మసాని, నిమ్మల రామానాయుడుకు లేఖలు
సానుకూలంగా స్పందించిన మంత్రులు, నిధుల విడుదలకు సుముఖత

దేవాదాయశాఖ మంత్రి అనం రామనారాయణ రెడ్డితో మాట్లాడుతున్న రాప్తాడు ఎంఎల్ఎ పరిటాల సునీత

రాప్తాడు, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి పలువురు మంత్రులను ఎమ్మెల్యే పరిటాల సునీత కలిశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో దేవాదాయశాఖ మంత్రి అనం రామనారాయణ రెడ్డి గారిని కలిసి ఆలయాల పరిధిలో ఉన్న భూమి వినియోగంకి సంబంధించిన వినతి పత్రం అందజేశారు. రాప్తాడు మండలం భోగినేపల్లి గ్రామంలో అసంపూర్తిగా ఉన్న శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయానికి 66లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసిన నేపథ్యంలో గ్రామ పెద్దలంతా కలిసి మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే రాప్తాడు మండల కేంద్రం సమీపంలో అసంపూర్తి నిర్మాణంలో ఉన్న శ్రీ పండమేరు వెంకటరమణ స్వామి దేవాలయానికి ఒక కోటి రూపాయల నిధులు మంజూరు చేయాలని కోరారు. గ్రామ పంచాయతీ సర్పంచ్, గ్రామ పెద్దలు మంత్రి ఆనంని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. అనంతరం రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మతో కలసి రాప్తాడు నియోజకవర్గ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయపాటి సుధాకర్ నాయుడు, ఇతర పెద్దలు మంత్రిని ఘనంగా సన్మానించారు. మరోవైపు పంచాయతీరాజ్ శాఖ మంత్రి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో పాటు కేంద్ర మంత్రి పెమ్మసాని, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును కలవాలని ప్రయత్నించగా.. వారు అందుబాటులో లేకపోవడంతో లేఖలు పంపారు. రాప్తాడు నియోజకవర్గంలో మొత్తం 18 పనులకు 25.55 కోట్ల రూపాయలు కావాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు జనసేన ఎమ్మెల్యే ద్వారా లేఖ అందజేశారు. హరియాన్ చెరువు మీదుగా సి.కే.పల్లి నుండి పోలేపల్లి వరకు, డీఎన్ రోడ్డు నుంచి చందమూర్ వరకు, డిఎన్ రోడ్డు నుండి బసినేపల్లి వరకు, కే.డి.రోడ్డు నుండి బసంపల్లి వరకు, ఎన్.హెచ్ 44 నుండి గంతిమర్రి వయా పెనుబోలు మరియు కలికివాండ్లపల్లి వరకు, కనగానపల్లి మండలం శివపురం కొట్టాలకు అప్రోచ్ రోడ్డు, ముత్తవకుంట్ల నుంచి బోయవాండ్ల కొట్టాల వరకు, కనగానపల్లి మండలం ధర్మవరం కళ్యాణదుర్గం రోడ్డు నుంచి ఎలక్కుంట్ల మీదుగా బద్దలాపురం వెళ్లే రహదారికి, కనగానపల్లి మండలం ఎలక్కుంట్ల నుంచి నెమలివరం రోడ్, అనంతపురం బళ్లారి రోడ్డు నుంచి ద్వారకా విల్లాల మీదుగా అనంతపురం కళ్యాణదుర్గం రోడ్డు, కందుకూరు నుండి జంగాలపల్లి మీదుగా విబీ44 వరకు, ఆత్మకూరు నుండి నుసికొట్టాల రోడ్డు, కుర్లపల్లి గ్రామానికి తీగి రోడ్డు, రంగంపేట ప్రధాన రహదారి నుంచి రంగంపేట గ్రామానికి అప్రోచ్ రోడ్డు, వరిమడుగు నుంచి పాలచెర్ల వరకు బిటి సర్ఫేస్ రోడ్డు, రాప్తాడు నుంచి గంగులకుంట వరకు బిటి రోడ్డు, హంపాపురం నుండి కందుకూరు చిగిచెర్ల రోడ్డు వరకు బిటి సర్ఫేస్ రోడ్డు, ప్రసన్నాయిపల్లి పంచాయతీ కళాకారుల కాలనీలో సిసి రోడ్డు వంటివి ప్రధానంగా ఉన్నాయి. వీటి అంచనాలకు సంబంధించినవి కూడా లేఖ ద్వారా పూర్తి వివరాలు అందజేశారు. మరోవైపు గత ఆగష్టు నెలలో ఢిల్లీ పర్యటన సందర్భంగా కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ని కలిసి రాప్తాడు నియోజకవర్గ రోడ్ల అభివృద్ధికి 20కోట్లతో ప్రతిపాదనలు ఇచ్చారు. ఆయన అమరావతికి వచ్చిన నేపథ్యంలో తిరిగి ఇదే అంశంపై కలవాలని ప్రయత్నించారు. కానీ సమయాభావం వలన కలవలేకపోవడంతో లేఖ పంపారు. జూదీది శిలీరీళ్ళీ3.0 పథకం కింద నూతన వాటర్ షెడ్ ప్రాజెక్టుల కొరకు ప్రతిపాదనలు చేశారు. భూగర్భ జలాల పెంపొందించడానికి, వర్షాభావాన్ని తగ్గించడానికి నూతన వాటర్ షెడ్ ప్రాజెక్టులను మంజూరు చేయమని విజ్ఞప్తి చేశారు. ఇందులో అత్మకూరు

మండలంలోని ననప, రంగంపేట, వేయపచర్ల, దిగువ తండా, తోపుదుర్తి, మడిగుబ్బ, పంపనూరు, రాప్తాడు మండలం లో గాండ్లపర్తి, కొత్తపల్లి, పాలచెర్ల, భోగినేపల్లి, చెన్నేకొత్తపల్లి మండలంలో న్యామద్దల, రామగిరి మండలంలో పోలేపల్లి ఉన్నాయి. మరోవైపు జలవనరుల శాఖ మంత్రి నిమ్మలరామానాయుడు గారికి ఆత్మకూరు మండలం వేపచెర్లలో గోపాలప్ప కుంట అనే చెరువు ఉండగా.. దీనికి 1.5 ఎం.సి.ఎఫ్.టి. నీటిని నిల్వచేసే సామర్థం ఉంది. ఈ చెరువులో నీటి సరఫరా కల్పిస్తే వేపచెర్ల ఎగువతాండా, దిగువతాండా పరిసర ప్రాంతాల్లో భూగర్భజలాలు పెరిగి సాగు, తాగునీటి అవసరాలకు ఉపయోగపడుతుందన్నారు. ప్రస్తుతం హంద్రినీవా ప్రధాన కాలువ నుండి ఈ చెరువుకు కాలువ త్రవ్వకాలు చేపడితే నీటిని నేరుగా చెరువులోకి మళ్లించవచ్చన్నారు. ఇందుకు స్థానికంగా ఉన్న గ్రామస్థులు ఒప్పుకోవడమే కాకుండా ఎలాంటి ఆటంకాలు లేవన్నారు. అందుకే హంద్రీనీవా నీరు అందించే విధంగా అనుమతించాలని కోరారు. ఇలా నియోజకవర్గ అభివృద్ధి మీద పలువురు మంత్రులను కలుస్తూ ఎమ్మెల్యే సునీత బిజీ బిజీగా గడిపారు...

జిఎస్టీ 2.0 సంస్కరణలపై విస్తృత అవగాహన కల్పించండి - జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

శ్రీ సత్య సాయి జిల్లా, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధి జిల్లాలో జిఎస్టీ 2.0 (సూపర్ జిఎస్టీ - సూపర్ సేవింగ్స్) సంస్కరణలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ జిల్లా, మండల స్థాయి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ , కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సెప్టెంబర్ 22వ తేది నుండి అమలు చేస్తున్న జిఎస్టీ 2.0 సంస్కరణలు ప్రజలకు ఎంత మేర లాభం చేకూరుస్తున్నాయో తెలియజేయడం కోసం సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 19 వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచనలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ప్రభుత్వ మార్గదర్శకాలు అనుసరించి అవగాహన కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లాలో ప్రముఖ కూడళ్ల వద్ద, మండల స్థాయిలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. జిఎస్టీ పురోగతి కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఇందులో జిల్లా జిఎస్టీ ఛాంపియన్‌గా (నోడల్ అధికారి) జాయింట్ కలెక్టర్, నియోజకవర్గాల వారీగా ప్రత్యేక అధికారులు, డివిజన్ వారీగా ఆర్డీవోలు, మండల వారీగా ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, వాణిజ్య పన్నుల సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బందిని నోడల్ అధికారులుగా నియమించినట్లు కలెక్టర్ వివరించారు. మొదటి వారం సెప్టెంబరు 25 నుండి అక్టోబర్ 1 వరకు మెప్మా, గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామ స్థాయిలో ఆర్పీలు, ఏపిఎంలు, సిసిలకు అవగాహన కల్పించడంతో పాటు గ్రామ సభల్లో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలన్నారు. రెండవ వారం అక్టోబర్ 2 నుండి 8 వరకు వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో ట్రాక్టర్, ర్యాలీల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. పరిశ్రమలు, చేనేత శాఖలు వర్క్‌షాప్‌లు నిర్వహించాలన్నారు. మూడవ వారం అక్టోబర్ 9 నుండి 15 వరకు

వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

మున్సిపల్, పంచాయతీ రాజ్, సాంఘిక సంక్షేమ శాఖల ద్వారా ప్రచారం చేయడంతో పాటు విద్యాశాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలన్నారు. ఆసుపత్రుల పరిధిలో జిఎస్టీ 2.0 పై అవగాహన మేళాలను డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్, జిజిహెచ్ సూపరింటెండెంట్ పర్యవేక్షణలో జరగాలని కలెక్టర్ ఆదేశించారు. నాలుగవ వారం అక్టోబర్ 16 నుండి 19 వరకు టూరిజం, రవాణా, విద్యుత్ శాఖలు ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిఎస్టీ 2.0 వల్ల కలిగే లాభాలపై జిల్లా, మండల స్థాయి అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. వీటితోపాటు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల అమలు, అక్టోబర్ 2న స్వచ్ఛ అవార్డుల ప్రధానం, రీ సర్వే, వ్యవసాయం, మొక్కల పెంపకం, వివిధ అంశాలలో సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు జారీ చేశారు. సమావేశంలో ఇన్చార్జి డిఆర్ఓ సూర్యనారాయణరెడ్డి, ఆర్డీవోలు, జిల్లాఅధికారులు, మున్సిపల్‌కమిషనర్లు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వేడి పాల పాత్రలో పడి చిన్నారి మృతి

- బుడి బుడి అడుగులతో ఇల్లంత తిరుగుతూ సందడి చేసేచిన్నారి
- బాలిక మృతిని జీర్ణించుకోలేని కుటుంబ సభ్యులు

బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 26 ప్రభాతవార్త బుడి బుడి అడుగులు వేస్తు ఇల్లంత తిరుగూ సందడిచేసే చిన్నారి మృతిచెందడం బాధాకరం నీకు అప్పుడే నిండు నూర్లే నిండాయా అంటూ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు. వివరాల్లోకి వెళ్లితే బుక్కరాయసముద్రం మండల పరిదిలోని కొర్రపాడు గ్రామ సమీపంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సేవా సుప్రీం ఏజెన్సీ కింద సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న కృష్ణవేణి కుమార్తె అక్షిత (17 నెలలు) గురుకుల పాఠశాలలో ఆడుకుంటూ కిచెన్‌లోకి వెళ్లి విద్యార్థులకు పంపిణీచేయడానికి సిద్ధం చేసిన వేడిపాల పాత్రలో పడిపోవడంతో తీవ్ర గాయాలైనవి.తల్లి కృష్ణవేణి గమనించి చిన్నారిని బయటకు తీసి అనంతపురం

మృతి చెందిన చిన్నారి అక్షిత

ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.వైద్యులు చిన్నారికి మెరుగైయిన చికిత్సకొరకు కర్నూల్ కు రెఫర్‌చేయగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు.చిన్నారి మృతికి కారణ మైన గురుకుల సిబ్బంది పై చర్యలుతీసుకోవాలని అదికారులను ఆదేశించారు.సీసీకెమారాల పుటేజులు గమనించి వంట గది సిబ్బంది నిర్లక్ష్యం స్పష్టంగా కనిపింస్తోంది.

స్థాయి దిగజారిన బాలయ్య

వైసిపి ముఖ్య నేత వేణురెడ్డి ఫైర్

మీడియాతో మాట్లాడుతున్న వేణురెడ్డి

హిందూపురం సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

జననేత జగన్ పై అసెంబ్లీ సాక్షిగా ఎమ్మెల్యే బాలకృష్ణ చేసిన విమర్శలు దిగజారుడుతనానికి నిదర్శనమని వైసీపీ ముఖ్య గుడ్డంపల్లి వేణురెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. స్థానిక పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దీపిక కార్యాలయంలో శుక్రవారం ఉదయం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, ఆ పార్టీ కురువ విభాగం రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు శివకుమార్, మున్సిపల్ ప్రతిపక్ష నేత ఆసిఫ్, మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుమతి రెడ్డి తదితరులు హాజరయ్యారు. వేణు రెడ్డి మాట్లాడుతూ హిందూపురం ఎమ్మెల్యేగా బాలయ్య ఉండడం ఈ ప్రాంత ప్రజల దౌర్భాగ్యం అని విమర్శించారు. ఐదేళ్లలో మూడు నాలుగు సార్లు మాత్రమే హిందూపురానికి వచ్చే వ్యక్తిని ఎమ్మెల్యేగా గెలిపించవద్దు అని హిందూపురం ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. వైఎస్ఆర్సిపి ని ఆదరించాలని కోరారు. బలరామిరెడ్డి మాట్లాడుతూ తమ పార్టీ అధినేత జగన్ ను విమర్శించడం అంటే ఆకాశం పై ఉమ్మి వేస్తే ఏం జరుగుతుందో అదే బాలయ్యకు జరుగుతుందని విమర్శించారు. 40 ఏళ్లుగా హిందూపురంలో టిడిపిని గెలిపిస్తున్న అభివృద్ధి ఎక్కడ ఉందని.. పులివెందుల నియోజకవర్గంతో పోల్చి చూడాలని ఎద్దేవా చేశారు. శివకుమార్ మాట్లాడుతూ నీవు అసెంబ్లీకి పోయేదే తక్కువ.. మీ బావ సీఎం అయిన హిందూపురానికి ఏమైనా అభివృద్ధి చేశావా అంటే అది లేదు.. అని ఘాటుగా విమర్శించారు. ఆనాడు మీ ఇంట్లో జరిగిన తుపాకీ కాల్పులు, అభిమానులపై మీరు చేసిన దాడులు చూస్తే సైకో అన్న పదం మీకు కరెక్ట్ గా వర్తిస్తుందని అన్నారు. హిందూపురం ప్రజలు మిమ్మల్ని ఎన్నుకున్నందుకు సిగ్గుపడుతున్నారని విమర్శించారు. సమావేశంలో కన్వీనర్లు రాము, నిసార్, కౌన్సిలర్లు షాజియా భాను, రోషన్ అలీ, మైనారిటీ నాయకులు ఫారుక్ నాయకులు ఫారుక్, అమానుల్లా, అయూబ్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిశుభ్రతతో ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం

సమావేశంలో మాట్లాడుతున్న ఐసిడిఎస్ సూపర్వైజర్

డి.హిరెహాల్ సెప్టెంబరు 26 ప్రభాతవార్త

పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతతో ఆరోగ్యవంతమైన సమాజం, జీవన గమ్యం సాధ్యమని వైద్యాధికారి డా.శ్రవణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం డి.హిరెహాళ్ మండలపరిధిలోని ఓబులాపురం గ్రామంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉమారాణి, ఆరోగ్య, అంగనవాడి కార్యకర్తలతో కలిసి స్వస్థనారి స్వస్థ అభియాన్ కార్యక్రమం నిర్వహించి మహిళలకు ఆరోగ్యం, పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభియాన్ లో భాగంగా కుటుంబంలో ఆరోగ్యవంతమైన బలమైన మహిళలను తయారు చేసేందుకు వైద్యారోగ్య శాఖ నిరంతరం వైద్య సౌకర్యం కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు. వైద్య సేవలో భాగంగా ఉచిత వైద్య పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు యాంటినేటల్ చెకప్, రక్తపోటు, షుగర్, కంటి, ముక్కు, దంతపరీక్షలు, రక్తహీనత (అనీమియా), క్షయవ్యాధి, సికిల్ సెల్ అనీమియా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఆరోగ్య పరీక్షల్లో భాగంగా నోటి, స్తన, గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్, రోగనిరోధక టీకాలు, టెలీమెడిసిన్ సౌకర్యాలు కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ మాట్లాడుతూ పౌష్టికాహార ప్రోత్సాహం, రుతుక్రమ పరిశుభ్రత, స్థానిక ఆహార పదార్థాల వినియోగం, ఊబకాయం తగ్గింపు వంటి అంశాలపై ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త శ్రావణి, ఎం ఎల్ హెచ్ పి. మల్లిక, అంగనవాడి కార్యకర్త శరణమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్‌డిటి ని కొనసాగించండి

రాయదుర్గం సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో పేదల పాలిటికి పెన్నిధి ఎన్నో ఏళ్లుగా సేవలందిస్తున్న ఆర్డిటిని జిల్లాలో కొనసాగించాలని రాయదుర్గం మండలం కొంతంపల్లి గ్రామానికి చెందిన ఆర్డిటి అభిమానులు లబ్ధిదారులు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు ఈమేరకు వారు గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వారు కేంద్ర ప్రభుత్వానికి ఆర్డిటిని ఆర్డిటిని పునరుద్దించాలని ఎఫ్‌సిఆర్‌ఏను కొనసాగించాలని కోరారు

టీడీపీ మహిళా కార్యకర్తకు నివాళి అర్పించిన ధర్మతేజ

నివాళులర్పిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం శాసనసభ్యులు సురేంద్రబాబు ఆదేశాల మేరకు, బ్రహ్మసముద్రం మండలం వేపలపర్తి గ్రామానికి చెందిన సుమలత అనారోగ్యంతో స్వర్గస్థులయ్యారు విషయం తెలుసుకుని మండల నాయకులతో కలసివెళ్లి ఆమెభౌతికకాయానికి పూల మాల వేసి నివాళి అర్పించిన టీడీపీ నాయకుడు దేవినేనిధర్మతేజ బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు అనంతరం కుటుంబ సభ్యులను పరమార్శించి ధైర్యంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ, తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పిల్లల పల్లిలో పౌష్టికాహార వారోత్సవాలు

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

పౌష్టికాహార కార్యక్రమం దృశ్యం

బ్రహ్మసముద్రం మండలము పిల్లల పల్లి గ్రామం నందు పౌష్టికాహార వారోత్సవం కార్యక్రమంలో ఎంపీడీవో ఉమాదేవి ఎంపీపీ కంభం చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగినది ఈ సమావేశం నందు గర్భవతులకు బాలింతలకు రెండు సంవత్సరాల్లోపు పిల్లలకు వాళ్లు ఎలాంటి ఆహారం తీసుకోవాలి మరియు పోష్టికాహారం గురించి తెలియజేయడం జరిగినది 8వ పౌష్టిక మాసొచ్చావం సందర్భంగా వేయి రోజుల సంరక్షణ ఐవైసీఎఫ్ పిల్లల పెంపకం పెంపకంలో తల్లిదండ్రుల పాత్ర మొదలగు వాటి గురించి వివరించడం జరిగినది అనంతరం గర్భవతులకు శ్రీమంతాల కార్యక్రమం నిర్వహించారు బాల్యవివాహాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు ఈ సమావేశం లో అంగన్వాడి టీచర్స్ గర్భవతులు బాలింతలు బాలింతలు తల్లులు తండ్రులు పాల్గొన్నారు.

బాలయ్యను తిడితే బడిత పూజ చేస్తాం

టిడిపి మహిళా నాయకులు

డిఎస్పి కి ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

సైకో అంటే జగన్మోహన్‌రెడ్డి అని అనుకోవడం గుమ్మడికాయల దొంగలు అంటే భుజాలు తుడుముకున్నట్టుగా ఉందని, బాలయ్యను విమర్శిస్తే బడిత పూజా చేస్తామని తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు హెచ్చరించారు. శుక్రవారం సాయంకాలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర డైరెక్టర్లు శ్రీదేవి, పరిమళ, మహిళా విభాగం నాయకురాలు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. బాలయ్య ను విమర్శించిన వైసీపీ మహిళా అధ్యక్షురాలు నాగమణి పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బాలయ్యసంస్కారం తమకు నేర్పించారని, ఆయన ఊ అంటే నీకు తగిన శాస్తి చేస్తామన్నారు. సమాజంలో ఇతర నాయకులు మాట్లాడుతూ వైసిపి పై విమర్శలు గుప్పించారు. ఆ తర్వాత పన్ టౌన్ పోలీస్ స్టేషన్, చిలమత్తూరు పోలీస్ స్టేషన్లకు వెళ్లి వైసిపి ఇన్చార్జ్ దీపిక, నాగమణిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని లిఖితపూర్వకంగా వారు ఫిర్యాదు చేశారు.

మహిళల ఆరోగ్యం కుటుంబానికి బలమైన ఆధారం

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మలేరియా యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్

రాయదుర్గం రూరల్ సెప్టెంబర్ 26 ప్రభాత వార్త:

పరిసరాల పరిశుభ్రతతోనే చాలా వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చునని మహిళలు కుటుంబానికి మూలస్తంభం అని వారు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం సక్రమంగా నడుస్తుందనీ చాలాసార్లు మహిళలు కుటుంబం కోసం కష్టపడుతూ తమ ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా వదిలేస్తారనీ ఇది భవిష్యత్తులో పెద్ద సమస్యలకు దారి తీస్తుందని మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్ర ప్రసాద్ తెలియజేశారు. శుక్రవారం రాయదుర్గం అర్బన్ పరిధిలోని కోట వీధి లోని మారెమ్మ గుడి వద్ద మహిళలు తీసుకోవాల్సిన ఆహార జాగ్రత్తలు మరియు పరిసరాల పరిశుభ్రత ఫ్రైడే డ్రైడే పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు తప్పనిసరిగా ఆహార నియమాల్లో ఉదయం అల్పాహారం తప్పనిసరిగా ఉండేట్టు చూసుకోవాలని పాలఉత్పత్తులు పాలు,పెరుగు,మజ్జిగ ఆహారంలో తీసుకోవాలని ప్రోటీన్ ఉన్న ఆహారం పప్పులు గుడ్లు చేపలు శనగలు తినాలన్నారు. కూరగాయలు ఆకు కూరలు పండ్లు రోజూ ఆహారంలో తీసుకోవాలని అలాగే ఇనుము కలిగినఆహారం పాలకూరగోంగూర రాగిజావామాంసం తీసుకోవాలన్నారు.కాల్షియం కోసం సజ్జ రాగి నువ్వులు తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. రోజుకు 2 నుండి 3 లీటర్ల నీరు ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. తీపినూనె ఫాస్ట్‌ఫుడ్ వంటిబయట తినుబండరాలు పూర్తిగా తగ్గించడం వల్ల అనారోగ్యం బారిన పడకుండా ఉండవచ్చని తెలిపారు. ఆరోగ్య అలవాట్లు రోజూ ఒక గంట నడక లేదా వ్యాయామం చేస్తే ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉంటాడని తెలియజేశారు. ప్రతి ఒక్కరికి రోజుకు కనీసం ఎనిమిది గంటలు నిద్ర తప్పనిసరిగా తీసుకోవాలని భోజనం మాత్రం ప్రతిరోజు సమయానికి తీసుకోవాలన్నారు.రక్తపోటు షుగర్ రక్తపరీక్షలు క్రమం తప్పకుండా చేయించుకోవాలని వ్యక్తిగత శుభ్రత పాటించాలని పరిసరాలుశుభ్రముగా ఉంచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్‌లు ఎర్రిస్వామి సూర్య హెల్త్ సెక్రటరీలు అరుణ శైలజ జయమ్మ మరియు ఆశా కార్యకర్తలు సుబ్బలక్ష్మి సునీత మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

శ్రీ గాయత్రి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

కనేకల్లు సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు

కనేకల్ పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఐదవ రోజు ప్రత్యేకంగా అమ్మవారు శ్రీ గాయత్రి దేవి మరియు అష్టలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయ అంతటా రంగురంగుల పూలతో, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించి పండుగ వాతావరణం నెలకొల్పారు. ఉదయం వేళ ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య అమ్మవారిని శోభాయమానమైన రీతిలో అలంకరించారు.సాయంత్రం వేళ భక్తుల సమక్షంలో ఘనంగా మంగళహారతి సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నప్రసాదాలను పంపిణీ చేసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక భక్తులు, మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. నవరాత్రుల ప్రతి రోజూ విభిన్న రూపాలలో దర్శనమిచ్చే అమ్మవారిని చూసి భక్తులు తమ మనోరథాలు నెరవేరాలని అమ్మవారిని ప్రార్థించారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

కుందుర్పి ,సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

ప్రత్యేక అలంకరణలో దేవతామూర్తుల విగ్రహాలు

మండల కేంద్రంలోని కోదండరామ స్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఐదవ రోజు అభిషేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో స్వామివారు భక్తులకు దర్శనం ఇచ్చారు. బాలు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయంలో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారి దర్శనం కోసం వచ్చిన భక్తులకు ఆలయ ధర్మ కర్త సత్యనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాటుకు చేశారు.ఈ కార్యక్రమంలో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

భవిష్యత్తు ప్రణాళికలపై సమీక్ష...పల్లెల ప్రగతి కోసం చర్చ

- ఎంపిడిఓ కమలాబాయి ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులతో మీటింగ్

గోరంట్ల, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

గోరంట్ల మండల వ్యాప్తంగా వున్న 20 పంచాయతీ గ్రామాల ప్రగతి కోసం భవిష్యత్తు ప్రణాళిక పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ కార్యక్రమాలను మండల ఎంపిడిఓ కమలాబాయి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో శుక్రవారం వివిధ శాఖల మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఎంపిడిఓ మాట్లాడుతూ పల్లెల ప్రగతి కోసం అన్ని శాఖల అధికారులు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని ఆమె తెలిపారు. ప్రధానంగా విద్య, వైద్యం, రూరల్ డెవలప్‌మెంట్ వంటి ముఖ్యమైన అంశాలపై సుదీర్ఘ సమీక్ష నిర్వహిస్తూ గ్రామాల్లో చేపట్టాల్సిన భవిష్యత్తు అభివృద్ధి అనే అంశంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఈఒఆర్‌డి దేవాదానం, తదితర అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ

వడ్డెర్లకు రాయల్టీలో మినహాయింపు ఇవ్వండి-ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

అనంతపురం, సత్యసాయి జిల్లాలో చాలామంది వడ్డెర కులస్తులు నిరుపేదలుగా ఉన్నారని వీరికి రాయల్టీలో మినహాయింపు ఇవ్వాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ప్రత్యేకంగా కోరారు. శాసనసభ సమావేశంలో శుక్రవారం వడ్డెర్ల సమస్యలపై అసెంబ్లీలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రస్తావించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో చాలామంది వడ్డేర్లు నిరుపేదలుగా ఉంటూ పగలంతా రాళ్లు కొట్టి జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రిగా ఎన్టి రామారావు సదుద్దేశంతో వడ్డెర్లకు రాయల్టీని పూర్తిగా మినహాయించారని గుర్తు చేశారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు రాయల్టీని విధించారని ప్రస్తావించారు. రోజువారి కూలీగా పని చేసే వడ్డెర్లకు రాయల్టీ భారమై కుటుంబ పోషణ కష్టంగా మారిందన్నారు. కావున వడ్డెర్ల జీవనభృతికి అడ్డంగిగా మారిన రాయల్టీని మినహాయింపు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు.

మండలంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

-అధునాతన పరిజ్ఞానంతో స్మార్ట్ రేషన్ కార్డులు

-టూరిజం శాఖ డైరెక్టర్ జయప్ప

లేపాక్షి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త



స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న టూరిజం డైరెక్టర్ జయప్ప

మండలంలోని లేపాక్షితో పాటు ప్రతి పంచాయతీ గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ శుక్రవారం కొనసాగింది. మండల వ్యాప్తంగా 14,983 రేషన్ కార్డులకు గాను శుక్రవారం నాటికి 1264 కార్డులు పంపిణీ చేయడం జరిగిందని తహశీల్దార్ సౌజన్యలక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని గొంగటి పల్లి గ్రామంలో టూరిజం శాఖ డైరెక్టర్ జయప్ప, బిసలమానేపల్లిలో టిడిపి మండల కన్వీనర్ అభిలాష్, బిజెపి మండల అధ్యక్షుడు నరసింహమూర్తిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టూరిజం శాఖ డైరెక్టర్ జయప్ప మాట్లాడుతూ అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఏటిఎం కార్డు లాగా రేషన్ కార్డును తయారు చేయడం జరిగిందన్నారు. క్యూ ఆర్ కోడ్ ఏర్పాటు చేశారన్నారు. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే కుటుంబానికి సంబంధించిన లబ్ధిదారుల వివరాలు సరుకుల వివరాలు కనిపిస్తాయన్నారు. బయోమెట్రిక్, ఐరిష్, ముఖంగుర్తింపు ద్వారా రేషన్‌ను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని జయప్ప పేర్కొన్నారు. లబ్ధిదారులకు ఇంటి వద్దనే రేషన్ కార్డుల పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డిష్ మంజు, గోవిందు, బాలకృష్ణ, డీలర్ బాలాజీ, శంకర్‌రెడ్డి, శ్రీనివాసులు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిసలమానేపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న మండల కన్వీనర్ అభిలాష్

శ్రీమహాలక్ష్మీదేవి అలంకారంలో దుర్గాదేవి

లేపాక్షి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

దసరా నవరాత్రవేడుకలలో భాగంగా 5వ రోజు శ్రీ మహాలక్ష్మి

లేపాక్షి వీరభద్ర ఆలయంలో వెలసిన దుర్గాదేవి శుక్రవారం శ్రీమహాలక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రామానందన్ ఆధ్వర్యంలో అర్చకులు లక్ష్మీనరసింహశర్మ, శ్రీనివాస్‌కుమార్‌లు స్వామివార్లకు అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం దుర్గాదేవిని మహాలక్ష్మీదేవిగా అలంకరించారు. అనంతరం దుర్గాదేవికి కుంకుమార్చనలు, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల నుండి పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని దుర్గాదేవిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి నరసింహమూర్తి, భక్తులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి కృషి చేయండి

గుమ్మఘట్ట సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

ఎంపిడిఓను సన్మానిస్తున్న తెదేపా నాయకులు

రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు గుమ్మగట్ట మండల కేంద్రానికి నూతనంగా వచ్చిన ఎంపీడీఓ జయరాములు మర్యాదపూర్వకంగా మండల నాయకులతో కలిసి శాలువా పులమాలతో సత్కరించిన గుమ్మగట్ట మండల క్లస్టర్ ఇంచార్జ్ కాలువ సన్నన్న మండల కన్వీనర్ గిరిమల్లప్ప తదనంతరం మండలంలో ఉన్న అన్ని గ్రామాల అభివృద్ధి కొరకు చేపట్టాల్సిన విషయాలను ఎంపీడీఓ జయరాములు కు విన్నవించారు అన్ని గ్రామాల్లో తాగునీటి,మరియు ఇతర సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోని మండల అభివృద్ధికి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఎల్లవేళలా కృషి చేస్తున్నారు అధికారులు కూడా తోడ్పాటు అందించి అన్ని గ్రామాల అభివృద్ధికి బాటలు వేయాలని ఎంపీడీఓ జయరాములు ని కోరారు ఈకార్యక్రమంలో గుమ్మగట్ట గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి,75వీరపురం గ్రామ సర్పంచ్ నాగరాజు,బెలోడు సంజీవ, కుమార్ రెడ్డి,సదాశివ,పై దొడ్డి రాజు,టైలర్ రాజు,డీలర్ సత్యనారాయణ, గొల్లపల్లి ముత్తయ్య భూప సముద్రం మాజీ సర్పంచ్ ఐటీడీపీ మండల అధ్యక్షులు రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఐదేళ్ల బాలుడు మృతి ఘటనపై ఆసుపత్రిలో డీసీహెచ్ఎస్ విచారణ

-డాక్టర్‌కు బాలుడికి పరిస్థితిని చెప్పానన్న నర్సు, చెప్పలేదన్న డ్యూటీ డాక్టర్-డ్యూటీ డాక్టర్, నర్సులను విచారించి రాతమూలక వాంగ్మూలాల స్వీకరణ-విచారణ నివేదికను డైరెక్టర్ ఆఫ్ సెకెండరీ హెల్త్, కలెక్టర్‌కు సమర్పిస్తానని వెల్లడి

ఉరవకొండ, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

డ్యూటీ డాక్టర్ ఇస్మాయిల్‌ను విచారిస్తున్న డీసీహెచ్ఎస్ డాక్టర్ డేవిడ్ సెల్వరాజ్

డ్యూటీ నర్సులు ప్రియాంక, అంజలను విచారిస్తున్న డీసీహెచ్ఎస్ డాక్టర్ డేవిడ్ సెల్వరాజ్

మీడియాతో మాట్లాడుతున్న డీసీహెచ్ఎస్ డాక్టర్ డేవిడ్ సెల్వరాజ్

సరైన వైద్యం అందక ఐదేళ్ల బాలుడు అహరోన్ కుమార్ మృతి చెందిన ఘటనపై శుక్రవారం ఇంచార్జ్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్ (డీ సీ హెచ్ ఎస్) ఉరవకొండ ప్రభుత్వాసుపత్రిలో విచారణ నిర్వహించారు. తొలుత గురువారం రాత్రి డ్యూటీలోవున్న డాక్టర్ ఇస్మాయిల్, ఆతరువాత డ్యూటీలోవున్న నర్సులు ప్రియాంక, అంజనను విచారించి వారి నుండి రాతమూలకంగా వాంగూ ్మలాలు తీసుకున్నారు. బాలుడు అహరోన్ కుమార్‌ను ఆసుపత్రికి తీసుకొచ్చిన సమయంలో తాను ఆసుపత్రిలో పై అంతస్తులో విధుల్లోనే ఉన్నానని అయితే నర్సులు తనకు విషయం చెప్పలేదని డ్యూటీ డాక్టర్ ఇస్మాయిల్ చెప్పుకొచ్చినట్లు సమాచారం. 11.40 గంటల సమయంలో తానే నర్సుకు ఫోన్‌చేసి ఏవైనా క్యాజువాలిటీ కేసులు ఉన్నాయని ఆరా తీసినా అప్పుడు కూడా తనకు చెప్పలేదని ఆయన చెప్పినట్లు సమాచారం. మరోవైపు డ్యూటీ డాక్టర్ తనకు ఫోన్ చేసిన మాట వాస్తవమని అప్పుడే తాను బాలుడి పరిస్థితిని వివరించి ఆయన సూచనల మేరకే ఫ్లూయిడ్స్ ఎక్కించానని డ్యూటీ నర్సు ప్రియాంక విచారణలో చెప్పినట్లు తెలిసింది. విచారణలో డ్యూటీ డాక్టర్, నర్సుల నుండి డీసీహెచ్ఎస్ రాతమూలకంగా వాంగ్మూలం తీసుకున్నారు. విచారణ అనంతరం డీసీహెచ్ఎస్ డాక్టర్ డేవిడ్ సెల్వరాజ్ మీడియాతో మాట్లాడుతూ తానే ఫోన్ చేసినా నర్సు బాలుడి పరిస్థితిని తెలియజేయలేదని డ్యూటీ డాక్టర్ ఇస్మాయిల్ చెబుతున్నారని, డ్యూటీ నర్సు ప్రియాంక మాత్రం డాక్టర్ ఫోన్ చేసిన సమయంలో బాలుడి గూర్చి చెప్పి ఫ్లూయిడ్స్ ఎక్కిస్తున్నట్లు చెప్పానని చెబుతున్నారని వివరించారు. వారి నుండి రాతమూలకంగా వాగ్మూలం తీసుకున్నామన్నారు. విచారణ నివేదికను డైరెక్టర్‌ఆఫ్ సెకెండరీహెల్త్‌తోపాటు జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని డీసీహెచ్ఎస్ వివరించారు. కాగా బాలుడి మృతికి కారణమేంటని విలేఖరులు అడగ్గా నియోనియాతో అయితే బాలుడు త్వరగా చనిపోయే అవకాశం లేదని బాలుడు వాంతి చేసుకున్నపుడు అది ఊపిరితిత్తులోకి చేరి ఊపిరాడక మరణించి ఉండవచ్చని చెప్పారు. ఈ విచారణలో ఆయన వెంట ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ఎన్.వి.ఎస్.చౌదరి ఉన్నారు.

ఘనంగా చిలకమర్తి జయంతి వేడుకలు

గుత్తి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త



చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని రాష్ట్ర పెన్షనర్ల కార్యాలయంలో శుక్రవారం మహాకవి కళాప్రపూర్ణ చిలకమర్తి లక్ష్మీనర సింహం 158వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సంఘసంస్కర్తగా, కవిగా ఆయన సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రామ్మోహన్, కోశాధికారి కుళ్లాయిబాబు, నారాయణరెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, దేవదాస్, శామ్యూల్, ఆదినారాయణ, నరసింహులు, పాల్గొన్నారు.

అంగన్‌వాడి సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలి

గుత్తి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

అంగన్‌వాడి కేంద్రంలో తనిఖీ

ప్రభుత్వ పాఠశాలలకు అవసరం మేరకు సన్నబియ్యం సరఫరా చేయాలి

- పాఠశాలల్లో ఇబ్బందులపై అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యల్ని పరిష్కరించాలని అసెంబ్లీ వేదికగా.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. శుక్ర వారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఆమె మాట్లాడుతూ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్.. ప్రభుత్వ పాఠశాలల్లో సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం అందిస్తామని చెప్పారన్నారు. చెప్పిన ప్రకారం ఇది అమలు చేస్తున్నందుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో బియ్యం సరిగా లేక పిల్లలు మధ్యాహ్న భోజనం తినేందుకు ఇష్టపడే వారు కాదని.. చాలా మంది ఇళ్ల వద్ద నుంచే తెచ్చుకునే వారన్నారు. ఇప్పుడు సన్నబియ్యం సరఫరా చేయడం వలన భోజనం చాలా రుచిగా ఉంటోందని.. అందుకే పిల్లలు కూడా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తినేందుకు ఆసక్తి చూపిస్తున్నారన్నారు. పిల్లలు గతం కంటే ఎక్కువ మంది భోజనం చేస్తున్నందున పాఠశాలలకు అందించే బియ్యం సరిపోవడం లేదన్నారు. ఇటీవల పాఠశాలల్ని సందర్శించినప్పుడు ఉపాధ్యాయులు తమ దృష్టికి ఈ సమస్య తీసుకొచ్చారన్నారు. కావున పాఠశాలల్లో అవసరం మేరకు సన్నబియ్యం సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు గత ప్రభుత్వం హయాంలో పాఠశాలల్లో నాడు నేడు పేరుతో చేపట్టిన పనులు అసంపూర్తిగా మిగిలించి వెళ్లిపో యార న్నారు. అందుకే ఎక్కడ చూసినా సమస్యలు కనిపిస్తున్నాయన్నారు. మొండిగోడలు, తలుపులు లేని పాఠశాలలు, పిల్లలకు అసౌకర్యంగా ఉన్నాయన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో కొన్ని వసతి గృహాలు, కస్తూరిబా, ఎంజేపీ పాఠశాలల్లో అదనంగా నిర్మాణాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాలలు, ప్రభుత్వ హాస్టల్స్ లో పెండింగ్ లో ఉన్న పనులకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేశారు...

మాట్లాడుతున్న ఎంఎల్ఏ పరిటాల సునీత

సేవ చేయటంలోనే సంతృప్తి

- సీహెచ్‌సి అభివృద్ధి కమిటీ సభ్యుడు చిలకల రాజ్‌గోపాల్

- సీహెచ్‌సిలోని శానిటేషన్ సిబ్బందికి చీరల పంపిణీ

పామిడి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

నిరుపేద ప్రజలకు సేవ చేయటంలోనే సంతృప్తి చెందగలని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధి కమిటీ సభ్యుడు చిలకల రాజ్‌గోపాల్ పేర్కొన్నారు. విజయదశమి పండుగను పురస్కరించుకుని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు సద్దల రామాంజనేయులు, సద్దల గోవర్ధన్ సహకారంతో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధి కమిటీ సభ్యుడు చిలకల రాజ్‌గోపాల్ శానిటేషన్ సిబ్బందికి చీరలను పంపిణీ చేశారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతూ ప్రజాభ్యున్నతికి పాటుపడుతామని తెలిపారు. సేవా కార్యక్రమాలను చేయటం ద్వార పుణ్యఫలం సిద్ధిస్తుందని తద్వార నలు గురికి సహాయం చేశామన్న సంతృప్తి ఇస్తుందన్నారు. మానవునిగా జన్మించిన ప్రతిఒక్కరూ సమాజంలో విలువలతో జీవించటం చాలా అవసరం అంటూ ప్రజాప్రయోజనాల కోసం కృషి చేస్తామని తెలియజేశారు. ప్రజారోగ్యంలో శానిటేషన్ సిబ్బందిది కీలక పాత్ర అన్నారు. సీహెచ్‌సి పరిస రాల పరిశుభ్ర తకు నిరంతరం శ్రమిస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడు తున్న శానిటేషన్ సిబ్బ ందికి నూతన వస్త్రాలను పంపిణీ చేయటం తనకెంతో సంతో షాన్ని కల్గించిందని చిలకల రాజ్ గోపాల్ వెల్లడిం చారు. ఈకా ర్యక్రమంలో మెడిక ల్ ఆఫీసర్ డాక్టర్ శివకార్తీక్‌రెడ్డి, టిడిపి నాయకులు కత్రిమల ప్రభాకర్ చౌదరీ, అభివృద్ధి కమిటీ సభ్యురాలు లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

శానిటేషన్ సిబ్బందికి చీరలను పంపిణీ చేస్తున్న దృశ్యం

సతీష్‌కుమార్‌రెడ్డి మృతి ప్రమాదమే

- విచారణ వివరాలను వెల్లడించిన గుంతకల్లు ఇన్‌చార్జ్ డిఎస్పీ రవిబాబు

పామిడి, సెప్టెంబర్ 26 ప్రభాతవవార్త

మండల పరిదిలోని కాళాపురం సమీపంలో ఈనెల 24న రాత్రి జి.కొట్టాల కాశీవిశ్వనాథ్‌రెడ్డి కుమారుడు సతీష్‌కుమార్‌రెడ్డి అనుమానస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన రాజకీయ రంగు పులుముకోవటంతో అనేక కోణాల్లో విచారించిన పామిడి ఇన్‌చార్జ్ సిఐ రాజు ప్రమాదంలోనే అతడు మృతి చెందాడని తేల్చారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఇన్‌చార్జ్ సిఐ రాజు క్లూస్ టీం డాగ్‌స్క్వాడ్ ద్వార ఆధారాలను సేకరించి మృతుడు సతీష్‌కు మార్‌రెడ్డికి ఎవరితోనైనా విభేదాలు, ఆస్తి తగాదాలు, ఇతర కక్షలు కార్పణ్యా లు ఉన్నాయేమోనన్న కోణాల్లో విచారణను ప్రారంభించి నేరం జరిగిన స్థలానికి సమీపంలోని సిసి టిడి పుటేజ్‌లను పరిశీలించి సోషల్ మీడియాలో అనేక రకాలుగా జరిగిన వదంతులకు చెక్ పెట్టారు. సతీష్‌కుమార్‌రెడ్డి మృతిపై విచారణలో బహిర్గతమైన వివరాలను శుక్రవారం గుంతకల్లు ఇన్‌చార్జ్ డిఎస్పీ రవిబాబు వెల్లడించారు. కేసును చేదించటంలో క్లూస్ టీం డాగ్ స్క్వాడ్ ఆధారాలతో పాటు సిసి టిడి పుటేజ్‌లు కీలకంగా మారాయన్నారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు పోలీసులను మూడు బృందాలను రంగంలోకి దింపి కేసును అన్ని కోణాల్లో సమగ్ర విచారణ చేపట్టామన్నారు. నేరం జరిగి న ప్రాంతాని సమీపంలోని సిసి టివి పుటేజ్‌ను పరిశీలించగా మూడు వాహనాలు ఆ రోడ్డు గుండా వెళ్ళినట్టు గుర్తించి విచారణ క్రమంలో ఒక ట్రాక్టర్ వెనుక వైపుగా రక్తపు మరకలు అంటుకున్నట్లు కనిపిం చటం సదరు ట్రాక్టర్ డ్రైవర్ దేవరపల్లి గ్రామానికి చెందిన సాయికుమార్‌ను విచారించటంతో అసలు నిజాలు బహిర్గతం అయ్యాయన్నారు. సాయికుమార్ ట్రాక్టర్‌లో ఇంటి సామాగ్రిని పామిడి నుండి గుత్తి మండలం బ్రాహ్మణపల్లికి తీసుకెళ్తుండగా మార్గమ ద్యంలో రోడ్డుపై కొంత సామాగ్రి కిందికి పడిపోగా వాటిని ట్రాక్టర్‌లో పెట్టుకుంటున్నప్పుడు ఒక ద్విచక్ర వాహనంలో ఓ వ్యక్తి వెను కవైపు నుండి ట్రాక్టర్‌ను డీ కొట్టి పడిపోయాడని దీంతో సదరు వ్యక్తిని పరిశీలించగా రక్త గాయాలై కేకలు వేస్తుండటాన్ని గమనించి ఏమైన కేసు అవుతుందేమోనని ముందుకెళ్ళిపోయి సామాగ్రి ని అనుకున్న ప్రాంతంలో దించివేసి అదేరోజు రాత్రి 11 గంటలకు అదే మార్గాన తిరిగి వెళ్తూ ట్రాక్టర్‌ను డీ కొట్టి వ్యక్తి మృతి చెంది ఉండటాన్ని తెలుసుకుని పామిడిలోని ట్రాక్టర్ ఓనర్ రాజకుళ్ళాయప్ప ఇంటి వద్ద ట్రాక్టర్ ను వదిలి వెళ్ళిపోయినట్లు చెప్పడం జరిగిందన్నారు. పోస్టుమార్టం నివేది కలో మృతిడిపై ఉన్నటువంటి గాయాలు ప్రమాదంలో తగిలిన గాయాలుగా ప్రాథమిక నివేదిలో రావటం నేరస్థల పరిశీలనలో ద్విచక్రవాహనం ముందుబాగం బాగా ధ్వంసమైన విడి బాగాలకు ట్రాక్టర్‌కు ఉన్నటు వంటి పింక్ కలర్ రంగు అంటుకున్నట్లు గమనించి సదరు ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించామని తెలియజేస్తూ ఈకేసులో లీగల్ ఒపీనియన్ తీసుకున్న అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని గుంతకల్లు ఇన్‌చార్జ్ డిఎస్పీ రవిబాబు వివరించారు.

వివరాలను వెల్లడిస్తున్న గుంతకల్లు ఇన్‌చార్జ్ డిఎస్పీ రవిబాబు.

శ్రీ లలిత త్రిపురసుందరీదేవి అలంకరణలో శ్రీ కన్యకాపరమేశ్వరి

- అమ్మవవారి మూలవిరాట్‌కు 108 కళశాల జలంతో అభిషేకం

అమ్మవారి ఉత్సవ విగ్రహానికి జలాభిషేకం చేస్తున్న మహిళలు

లలిత త్రిపురసుందరీ దేవి అలంకరణలో దర్శనమిస్తున్న అమ్మవారు.

పామిడి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

శ్రీ వాసవి కన్యకారమేశ్వరి అమ్మ వారు శుక్రవారం శ్రీ లలిత త్రిపురసుం దరీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా అమ్మవవారి మూలవిరాట్ 120 చీరలు ఒడిబియ్యం మూటలతో దర్శనమివ్వగా 108 కళశాల జలంతో అభిషేకం చేశారు. ఆర్యవైశ్యసంఘం వాసవి మాతృమండలి సభ్యులు శ్రీ భోగేశ్వర స్వామి దేవాలయంకు వెళ్ళి వేశాలతో పెన్నానది జలాలను తీసుకొచ్చిరు. రాత్రి లలిత సహస్రనామ పారాయణంపై పోటీలను నిర్వహించి బహు మతులను అందజేశారు. కొత్తూరు నెమలి రంగయ్య భార్య సావిత్రమ్మ శాశ్వత పూజ, 15 మంది భక్తాదులు పూజలు చేయించగా నాగరాజు అల్పాహారాన్ని అందించారు. శ్రీ లలిత త్రిపురసుందరీదేవి దర్శనమిస్తున్న శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారిని దర్శిం చుకున్న భక్తులు తీర్థప్రసాదాలను స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

ఫుట్ బాల్ పోటీలలో సత్తా చాటిన జిల్లా క్రీడాకారులు

అనంతపురం సిటీ.

అక్టోబర్ 26.ప్రభాతవార్త

అంతర్ జిల్లా ఫుట్ బాల్ పోటీలలో జిల్లా క్రీడాకారులు సత్తా చాటారు.కర్నూలు జిల్లా ఎమ్మిగ నూరులో జరిగిన అండర్ 29 బాల బాలికల ఫుట్ బాల్ పోటీలలో జిల్లా బాలికల జట్టు మొదటి స్థానాన్ని ,బాలుర జట్టు తృతీయ స్థానాన్ని సాధించారు.తమ ప్రతిభను కనపరచి బాలికల విభాగం లో వందన, పావని, లాస్య, అక్షిత, బాలుర విభాగంలో దినేష్, రాంచరణ్‌లు రాష్ట్ర జట్టుకు ఎంపిక య్యారు. గెలుపొందిన జిల్లా జట్టు క్రీడాకా రులను, కోచ్, మేనేజర్ మారుతీ ప్రసాద్, జయప్ప, దాదా ఖలీందర్ సుషీలాలను డివిఈఓ వెంకటరమణ నాయక్ ,కార్యదర్శి శ్రీనివాసులు, శకుంతల, లక్ష్మీనారాయణ, సుహాసిని తదితరులు అభినందించారు.

కప్ అందుకున్న క్రీడాకారులు.

బుక్కరాయసముద్రం ఎంపీపీ పై అవిశ్వాస తీర్మానం

బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిషత్ అధ్యక్షురాలు దాసరి సునీత పై అవిశ్వాస తీర్మానం తెరపైకి వచ్చింది. మండలంలో 13 మంది వైఎస్సార్సీపి ఎంపీటీసీలు శుక్రవారం కలెక్టర్,డిప్యూటీ సీఈఓలకు వినతి పత్రం అందజేశారు.ఎంపీపీ పై తమకు నమ్మకంలేదని తెలియజేస్తూ అవిశ్వాస తీర్మానానికి మద్దతు ప్రకటించారు.గతంలో వైఎస్ఆర్సిపి పార్టీ తరుపున గెలిచి అసెంబ్లీ ఎన్నికల సమయంలో చంద్రబాబునాయుడు సమక్షమంలో టిడిపి తీర్థం పుచ్చుకున్న ఎంపీపీ 4 సంవత్సరాలు పూర్తి కావడంతో వైఎస్ఆర్సిపి ఎంపీటీసీలు ఆవిశ్వాస తీర్మానానికి మద్దతుగా వినతి పత్రం అందజేశారు.బుక్కరాయసముద్రం మండలంలో 19 మంది ఎంపీటీసీలు స్థానాల్లో అందులో 14 మంది వైఎస్ఆర్సిపి తరుపున గెలిచినవారే ఉన్నారు.అందులో ఎంపీపీ సునిత ఒకరు మిగిలిన 5 మంది టిడిపి తరుపున గెలవడం జరిగింది.ప్రస్తుతం బుక్కరాయసముద్రం ఎంపీటీసీ =1 కాలువ వెంకటలక్ష్మి కి మద్దతుగా 13 మంది ఎంపీటీసీలు ఉన్నారు.

అవిశ్వాస తీర్మానం పై డిప్యూటీ సీఈఓలకు వినతి పత్రం అందజేశారు.2 వెంకటలక్ష్మి కి మద్దతుగా నిలిచిన ఎంపీటీసీలు

జిల్లా కలెక్టర్ ను కలిసిన బిజెపి నాయకులు

అనంతపురం సిటీ,

సెప్టెంబర్ 26..ప్రభాతవార్త.

అనంతపురం జిల్లా కలెక్టర్ ఆనంద్ ను బీజేపీ జిల్లా నేతలు మర్యాద పూర్వ కంగా కలిసి సన్మానిం చారు. నూతన ంగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ ఆనంద్‌ను బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్,రాష్ట్ర సెల్స్ కన్వీనర్ కణంపల్లి చిరంజీవి రెడ్డి,రాష్ట్ర కార్య దర్శి సందిరెడ్డి శ్రీనివాసులు,జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి , యువ మోర్చా నాయకులు అజేష్ యాదవ్ గ, చక్రధర్ యాదవ్ మర్యా దపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువా తో సత్కరించారు.ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించి పెండింగ్ లో ఉన్న సమస్యల గురించి కలెక్టర్ కు వివరించి వాటి పరిష్కార దిశగా ప్రయత్నం చేయాలని కోరారు దీనిపై స్పందించిన కలెక్టర్ తాను బాధ్యత తీసుకున్నాక వీటి పైనే దృష్టి పెట్టానని, వీటిపై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం కలెక్టర్ కార్యాల యంలోనే నిర్వహించి సాధ్యమైనంత వరకు పరిష్కరిస్తానని పేర్కొన్నారు.

కలెక్టర్ ను సన్మానిస్తున్న బిజెపి నాయకులు

గుర్రం జాషువా జయంతి వేడుకలకు హాజరుకండి

అనంతపురం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త బ్యూరో

కవి కోకిల, మధుర శ్రీనాథ, నవయుగ కవి చక్రవర్తి మహాకవి గుర్రం జాషువా 130వ జయంతి వేడుకలకు హాజరు కావాలని జాషువా సాహిత్య పీఠం నిర్వాహకులు హెచ్.నాగలింగయ్య, డాక్టర్ నానీల నాగేంద్రలు ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాషువా సాహిత్య పీఠం ఆధ్వర్యంలో ఈ నెల 28వతేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ప్రధాన గేటుకు ఎదురుగా ఉన్న మహాకవి గుర్రం జాషువా విగ్రహం వద్ద జయంతి వేడుకలను నిర్వహించడం జరుగుతుందని కావునా సాహితీవేత్తలు, వివిధ సాహిత్య సంస్థల ప్రతినిధులు, విద్యార్థినీ, విద్యార్థులు, మేధావులు, జాషువా అభిమానులు హాజరై మహాకవి గుర్రం జాషువా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించాలని వారు కోరారు.

ఉపన్యాసాలను జయప్రదం చేయండి

అనంతపురం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త బ్యూరో

కవికోకిల గుర్రం జాషువా జయంత్యుత్సవం సందర్భంగా ఈనెల 28వ తేదీ ఆదివారం ఉదయం 10.30 గంటలకు వేమన పౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్ఎస్‌బిఎన్ కళాశాలలో జరిగే ఉపన్యాసాలను జయప్రదం చేయాలని పౌండేషన్ సభ్యులు లోకన్న, కృష్ణారెడ్డిలు పేర్కొన్నారు. విశ్రాంత ఉపకులపతి ఆచార్య కాడా రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగే ఈ ఉపన్యాస కార్యక్రమంలో "గుర్రం జాషువా సాహిత్యం సందేశం" పై డాక్టర్ కల్లూరి ఆనందరావు, "వేమన గుర్రం జాషువా తులనాత్మక పరిశీలన"పై డాక్టర్ అప్పిరెడ్డి హరినాథరెడ్డి ప్రసంగిస్తారన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ పద్యగాయకులు పి.వేంకటేశ్వరప్రసాద్ జాషువా పద్యాలను గానం చేస్తారన్నారు. సాహిత్య భాషాభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

ఉద్యోగుల సంక్షేమం మరచిన ప్రభుత్వం..ఇప్పటికైనా ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమం తీవ్రతరం

ఆర్థిక బకాయిలు, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 7న విజయవాడలో వేలాది మందితో ఫ్యాప్టో ధర్నా

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

అధికారంలోకి వచ్చిన వెంటనే మెరుగైన పిఆర్సి, మధ్యంతర భృతి మంజూరు, సి.పి.ఎస్ స్థానంలో మెరుగైన పెన్షన్ విధానం, ఆర్థిక బకాయిల చెల్లింపు, పెన్షనర్లకు కార్పొరేషన్ ఏర్పాటు వంటి హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయడం మరిచిందని రాష్ట్రోపాధ్యాయ సంఘం.ఆం.ప్ర (ఎస్.టి.యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రోపాధ్యాయ సంఘం.ఆం.ప్ర (ఎస్.టి.యు) అనంతపురం జిల్లా శాఖ ద్వితీయ కార్యవర్గ సమావేశం శుక్రవారం జిల్లా అధ్యక్షులు నీలూరి రమణారెడ్డి అధ్యక్షతన అనంతపురం ఉపాధ్యాయ భవన్ లో జరిగింది. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ..... ఏ ప్రభుత్వమైనా అధికారంలోకి రాకముందు ఉద్యోగ ,ఉపాధ్యాయ ,పెన్షనర్లకు అనేక హామీలు ఇవ్వడం, అధికారంలోకి వచ్చాక హామీలు అమలు చేయకుండా మోసం చేయడం పరిపాటిగా మారిందన్నారు. 12వ పిఆర్సి అమలు ఇప్పటికే 27 నెలలు ఆలస్యమైందని, వెంటనే పిఆర్సి కమిటీని ప్రకటించాలని, 30 శాతం మధ్యంతర భృతిని మంజూరు చేయాలని, 2024 జనవరి నుండి ఇప్పటివరకు నాలుగు డీఏలు బకాయిగా ఉన్నాయని, ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు అయినప్పటికీ ఒక్క డిఏ కూడా మంజూరు చేయకుండా మొండి చేయి చూపిస్తున్నదన్నారు. ఆర్థిక బకాయిల చెల్లింపుపై ప్రభుత్వం రోడ్ మ్యాప్ ప్రకటించాలని కోరినప్పటికీ ఇంతవరకు స్పందన లేదన్నారు. సిపిఎస్ ఉద్యోగులకు మెరుగైన పెన్షన్ విధానం అమలు చేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక సిపిఎస్ ఉద్యోగులకు మొండి చేయి చూపడం పరిపాటిగా మారిందన్నారు. 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలుపై ఆర్థిక శాఖ జాప్యం లేకుండా ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు చెల్లించవలసిన గ్రాట్యూటీ తదితర పెన్షన్ సౌలభ్యాలను కూడా గత పది నెలలుగా చెల్లించకపోవడం దుర్మార్గమన్నారు. ఉపాధ్యాయులపై బోధనేతర కార్యక్రమాల భారం పెంచి ఉపాధ్యాయులలో మానసికంగా అశాంతి కల్పిస్తున్నారన్నారు. మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లుల మంజూరులో తీవ్ర జాప్యం జరుగుతోందని వెంటనే తగినంత మంది డాక్టర్లను నియమించి బిల్లులను సత్వరం మంజూరు చేయాలని కోరారు. ప్లస్ టు పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదన్నారు. వెంటనే ప్లస్ టూ పాఠశాలల్లో ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పురపాలక ఉపాధ్యాయులకు జిపిఎఫ్ సౌకర్యము, అర్బన్ ఎంఈఓ పోస్టులను మంజూరు చేయాలని కోరారు. గురుకుల, ఆదర్శ,1998,2008 డీఎస్సీ ఎంటీఎస్ టీచర్ల పదవీ విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలన్నారు. కేజీబీవీ ఉపాధ్యాయులతో వెట్టి చాకిరీ చేయించుకుంటూ కనీస వేతన స్కేల్ కూడా అమలు చేయడం లేదన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వెంటనే ఎంటీఎస్ ను అమలు చేయాలని కోరారు. కారుణ్య నియా మకాలలో జాప్యం వలన మరణించిన ఉద్యోగుల వారసులు అనేక ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారన్నారు. అంతర్ జిల్లా బదిలీలలో స్పౌజ్ క్యాటగిరీ కింద దరఖాస్తు చేసుకున్న వారందరికీ బదిలీ అవకాశం కల్పించాలని కోరారు. డిఈఓ పూల్ పండితులకు వెంటనే పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమస్యలపై ప్రభుత్వం స్పందించని పక్షంలో అక్టోబర్ 7న విజయవాడ నందు వేలాది మందితో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామన్నారు. సమావేశంలో జిల్లాఅధ్యక్షుడు ఎన్ రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిఎస్. రామాంజనేయులు ,జిల్లా ఆర్థిక కార్యదర్శి గంటే ప్రసాద్, విశిష్ట అతిథులు సి పి ఐ జిల్లా కార్యదర్శి పి. నారాయణ స్వామి, జిల్లా సహాయ కార్యదర్శి రాజారెడ్డి జిల్లా ఇంచార్జి నాగరాజు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి సూర్యుడు, కే చంద్రశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల శాఖల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. అనంతరం ఇటీవల పదవి విరమణ చేసిన ఎస్టియు రాష్ట్ర నాయకులు పివి శివయ్య చారిని ఘనంగా సన్మానించారు.

మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథ రెడ్డి

గృహ నిర్మాణానికి1398 దరఖాస్తులు గృహ నిర్మాణ శాఖ డి ఈ రామ్మూర్తి

శింగనమల సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా పక్కా గృహాల నిర్మాణం కోసం 1398 దరఖాస్తులు వచ్చినట్లు డి ఈ గృహ నిర్మాణ శాఖ డి ఈ రామ్మూర్తి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ భాస్కర్ తో కలిసి గృహ నిర్మాణ శాఖ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహాల నిర్మాణం కొరకు ప్రతి రెండు నెలలకు ఒకసారి దరఖాస్తులు స్వీకరిస్తామని. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులు పరిశీలించి మార్చి నెలలో నూతన గృహాలు నిర్మాణం కొరకు మంజూరు అవుతాయన్నారు. ఈ సమీక్ష సమావేశంలో డివ్యూటీ ఎంపీడీఓ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న హౌసింగ్ డిఇ రామ్మూర్తి

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీపై అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం, సెప్టెంబరు 26 ప్రభాతవార్త

నగరంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సమస్య దీర్ఘకాలికంగా పెండింగ్ వుందని ఏర్పాటు చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అసెంబ్లీ వేదికగా శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లాడు. నగరంతో పాటు 4 గ్రామ పంచాయతీలు వున్నాయని, నగరంలో 5లక్షల జనాభా దాటిందని, తక్షణం అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ఆమోద ముద్ర వేయాలని అసెంబ్లీ వేదికగా ఆయన విజ్ఞప్తి చేశాడు.

అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

ప్రతి లేఔట్‌కు అహుడా అనుమతి తప్పనిసరి

- అనధికార ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవాలి

- ప్రతి గురువారం అహుడా పరిధిలో ఫిర్యాదు స్వీకరణ

- అహుడా చైర్మన్ టిసి వరుణ్, వైఎస్ చైర్మన్ శివనారాయణ శర్మ

అనంతపురం,

సెప్టెంబరు 26 ప్రభాతవార్త

అహుడా పరిధిలోని ప్రతి లేఔట్‌కు అహుడా అనుమతి తప్పనిసరి అని, అనధికార ప్లాట్లు వుంటే వచ్చే నెల 23వ తేదీలోపు క్రమబద్ధీకరించుకోవాలని అహుడా చైర్మన్ టిసి వరుణ్ స్పష్టం చేశాడు. స్థానిక అహుడా కార్యాలయంలో చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్, జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ అధ్యక్షతన అహుడా పరిధిలో నిర్మాణాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గురువారం అహుడా కార్యాలయంలో ప్రజల నుంచి ఫిర్యాదుల స్వీకరిస్తామని, ఏవైనా సమస్యలు వుంటే ఫిర్యాదు చేయవచ్చునారు. ఎంఐజి లేఔట్లలో పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా లేఔట్ల అనుమతులు, బిల్డింగ్ అనుమతులు, ఎల్ఆర్ఎస్, ఎంఐజి సమస్యలపై కూడా ఫిర్యాదులు అందజేసి సమస్యలను పరిష్కరించుకోవచ్చని వారు విజ్ఞప్తి చేశారు.

అహుడా సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్, వైఎస్ చైర్మన్‌లు

మాజీ ముఖ్యమంత్రిని కలసిన నిమ్మల భాస్కర్

బుక్కరాయసముద్రం,

సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్‌రెడ్డి ని తాడేపల్లి పార్టీ కార్యాలయంలో శింగనమల నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా చేనేత విభాగ జిల్లా ప్రదాన కార్యదర్శి బుక్కరాయసముద్రం మండలం పి.కొత్తపల్లి గ్రామానికి చెందిన నిమ్మల భాస్కర్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది,

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కలసిన నిమ్మల భాస్కర్ప్:

పంట నమోదు తప్పనిసరి

ఆత్మకూరు సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

రైతులందురు రైతు సేవా కేంద్రాల్లో పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు జి,ఎం అల్తాఫ్ పేర్కొన్నారు.శుక్రవారం మండల పరిధిలోని తోపుదుర్తి గ్రామంలో నిర్వహిస్తున్న పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందూరు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేయించుకోవాలని సూచించారు.అన్నదాత సుఖీభవ,పీఎం కిసాన్ పథకాల గురించి రైతులకు అవగాహన కల్పించారు.అదే విధంగా రైతు సేవా సిబ్బంది పంట నమోదును త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏఓ విజయ జ్యోతికుమార్,వ్యవసాయ విస్తరణాధికారి,సిబ్బంది,రైతులు తదితరులు పా

04ATP25_04ATP25.qxd 26-09-2025 PM 11:12 Page 1

ముగ్గురు దొంగలు అరెస్ట్ రూ.15 లక్షల విలువచేసే బంగారు వెండి ఆభరణాలు స్వాధీనం - ఎస్పీ సతీష్ కుమార్

మాట్లాడుతున్న ఎస్పీ సతీష్ కుమార్ డీఎస్పీ నర్సింగప్ప సిఐ రఘువన్

స్వాధీన పరచుకున్న బంగారు వెండి ఆభరణాలు

పోలీసులను అభినందిస్తూ రివార్డులు అందజేస్తున్న ఎస్పీ సతీష్ కుమార్

పెనుకొండ,
సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

గత కొద్దిరోజులుగా పెనుగొండ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో పెనుకొండ రొద్దంమండలాల్లో పలు గ్రామాలలో తాళం వేసిన ఇండ్లలో చొరబడి పలు దొంగతనాలు చేసిన కేసులలో పట్టుబడిన ముగ్గురు ముద్దాయిలను అరెస్టు చేసి వారి నుండి 15 లక్షల 38 వేల రూపాయల విలువచేసే బంగారు వెండి ఆభరణాలను స్కూటీని స్వాధీన పరుచుకున్నట్లు ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. శుక్రవారం పట్టణంలో డిఎస్పీ కార్యాలయంలో నిర్వహిం చిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెనుగొండ మండల సమీపం లో పుట్టపర్తి క్రాస్ వద్ద గురువారం ఒక స్కూటీలో అనుమానా స్పదంగా వెళ్తున్న ముగ్గురిని పోలీసులు ఆపి విచారించగా వారు గతంలో పలు దొంగతనాలలో పాల్పడి నట్లు తెలిపారన్నారు. పెనుగొండ మండలం మరువపల్లి గ్రామానికి చెందిన బోయ నరేష్, నరసింహులు ,మడకశిర మండలం ఎల్లోటి గ్రామానికి చెందిన విజయకుమార్ లుగా వారిని గుర్తించామన్నారు. వీరిని విచారించి వారి వద్ద నుండి 132 గ్రాముల బంగారు ఆభరణాలు 128 గ్రాముల వెండి ఆభరణాలు కేబుల్ వైరు ఒక స్కూ టీ స్వాధీన పరుచుకు న్నామన్నారు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచామన్నారు. సంబంధిత కేసులో చాకచక్యంగా పనిచేసే నిందితులను అరెస్టు చేయడంలో కృషిచేసిన పెనుగొండ ఎస్సై వెంకటేశ్వర్లు హెడ్ కానిస్టేబుల్ నాగరాజు మారుతి కానిస్టేబుల్ ఆదినారాయణ సుధాకర్ భూమేష్ హర్షవర్ధన్‌లను ఎస్పీ అభినందించి నగదు రివార్డులు సర్టిఫికెట్లు ప్రధా నం చేశారు. విలేకరుల సమావేశంలో ఆయనతోపాటు డిఎస్పి నర్సి ంగప్ప సిఐ రాఘవన్ పెనుగొండ ఎస్సై వెంకటేశ్వర్లు వారి సిబ్బంది పాల్గొన్నారు ప్రజల భద్రతే పోలీసుల బాధ్యత ప్రజలకు భద్రత కల్పించడం శాంతియుభద్రతలు నెలకొల్పడం పోలీసుల బాధ్యతని ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. ప్రజలు సైతం పోలీ సులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు పట్టణాలలో సీసీ కెమెరాలు అమర్చడం జరిగిందని మరికొన్ని అమర్చవలసి ఉందన్నారు సీసీ కెమెరాలు అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించి నేరాలను అరికట్టడం జరుగు చున్నదన్నారు ప్రజలు బంగారు వెండిఆభరణాలు పెద్ద మొత్తంలో నగదు ఇళ్లల్లో దాచుకోకుండా బ్యాంక్ లాకర్లలో ఉంచాలని సూచించారు అదేవిధంగా పనిపై ఇల్లు వదిలి వెళ్ళేటప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు జిల్లాలో పేకాట మట్కా వంటి జూదాలు పై ఉక్కు పాదం మోపుతామన్నారు శాంతి భద్రతలకు భంగం కలిగించే వ్యక్తులు ఎంతటి వారైనా ఎలాంటి వారైనా క్షమించే ప్రసక్తే లేదన్నారు.

స్వచ్ఛతలో మున్సిపాలిటీకి అత్తెసరు మార్కులే..!

- గాడి తప్పిన పాలనతో పారిశుద్ధ్యం అస్తవ్యస్తం - 2010-11లో ఆదర్శ మున్సిపాలిటీగా గుంతకల్లు - అధికారుల నిర్లక్ష్యంతో నేడు ఆఖరున నిలిచింది

గుంతకల్లు మున్సిపల్ కార్యాలయం

గుంతకల్లు, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

గుంతకల్లు మున్సిపాలిటీ స్వచ్ఛతలో అత్తెసరు మార్కులతో పాసయింది. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీలలోని ప్రధాన అంశాలైన చెత్త సేకరణ, వ్యర్థాల నిర్వహణ, తాగునీటి సరఫరా, రోడ్లు, వీధి దీపాలు, ఆదాయం తదితర అంశాలను ప్రామాణికంగా తీసుకుని రెండు రోజుల క్రితం ర్యాంకులు ప్రకటించింది. జిల్లాలో తాడిపత్రి మున్సిపాలిటీ అగ్రస్థానంలో నిలవగా, స్వచ్ఛత విషయంలో గుంతకల్లు సగం మార్కులు కూడా సాధించలేకపోయింది. 2010-11లో అప్పటి కమీషనర్ చల్లా ఓబులేసు సమయంలో శానిటేషన్ నిర్వహణలో ఆదర్శ మున్సిపాలిటీగా నిలిచింది. అయితే ప్రస్తుత పాలన గాడి తప్పడంతో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కోసం అధికారులు కృషి చేయాలని ప్రభుత్వం చెబుతున్నా వారు మాత్రం నిర్లక్ష్యం విడడంలేదు. పట్టణంలో 37 వార్డులకు గాను చిన్నపాటి వర్షాలకే సగం వార్డుల్లో మురుగునీరు రోడ్లపైకి చేరుతోంది. చెత్త సేకరణ, డ్రైనేజీలు శుభ్రపరచడం, ఫాగింగ్ చేయడంలో శానిటేషన్ సిబ్బంది పూర్తిగా విఫలమయ్యారనే చెప్పాలి. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం కావడంతో పారిశుద్ధ్యం లోపించి చాలా వార్డుల ప్రజలు వ్యాధుల బారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారు. కౌన్సిల్ సమావేశాల్లో పలుమార్లు అధికా రులకు విన్నవించినా పట్టించుకోవ డంలేదని పలువురు కౌన్సిలర్లు వాపోతున్నారు. అలాగే శివారు కాలనీల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. కనీస మౌళిక వసతులకు కూడా అక్కడి కాలనీవాసులు నోచుకోలేక పోతున్నారు. అలాగే ప్లాస్టిక్ నియంత్రణపై తూతూ మంత్ర దాడులు తప్పా అధికారులు సాధించిందేమి లేదనే విమర్శలు ఉన్నాయి. ప్లాస్టిక్ అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించి క్రమక్ర మంగా వాటి నిషేధానికి కృషి చేయాల్సిన అధికారులు అటు వైపు అడుగులు వేయడం లేదు. అధికా రుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ లక్ష్యం నీరు గారుతోంది. ఇప్పటికైనా అధికా రులు పాలనపై దృష్టి సారించి గుంతకల్లు మున్సిపాలిటీని ఆదర్శంగా నిలపాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ఎమ్మెల్యే అమిలినేని చొరవ - రైలు నడిపేందుకు సన్నాహాలు

కంబదూరులో ట్రాక్ పరిశీలన చేస్తున్న రైలు

కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న ను కలిసిన ఎమ్మెల్యే సురేంద్రబాబు (ఫైల్ ఫోటో)

కంబదూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

కంబదూరు మండల పరిధిలోని కదిరిదేవరపల్లి రైల్వే స్టేషన్ వరకు నడుస్తున్న తిరుపతి ,కదిరిదేవరపల్లి ప్యాసింజర్ రైలు ను కంబదూరు మీదుగా దొడ్డ హల్లి వరకు నడపాలని గత కొద్దిరోజుల క్రితం కళ్యాణ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్నకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న ఆదేశాలతో శుక్రవారం రైల్వే సేఫ్టీ అధికారులు రైలు ఇంజన్ సహాయంతో కదిరిదేవరపల్లి నుంచి దొడ్డ హల్లి కొరకు దాదాపు 20 కిలోమీటర్ల కు పైగా రైల్వే పట్టాల ట్రాక్ పరిశీలన చేశారు. రైల్వే ట్రాక్ పనులు పూర్తయినప్పటికీ ఇప్పటివరకు కంబదూరుకు రైలు నడపడం లేదని పలువురు ప్రజలు ఎమ్మెల్యే సురేంద్ర బాబు దృష్టికి తీసుకెళ్లడంతో రైలు సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కొద్దిరోజుల క్రితం కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్నను అభ్యర్థించిన విషయం తెలిసిందే. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ,ఎమ్మెల్యే సురేంద్రబాబు చొరవ తో త్వరలోనే కంబదూరు వరకు రైలు నడిచే అవకాశం కనిపిస్తుంది .దీంతో పలువురు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పవన్ కళ్యాణ్ పవన్ స్టార్ సినీరంగంలో రికార్డు సృష్టించాడు

- కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్న అభిమానులు

కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న పవన్ కళ్యాణ్ అభిమానులు

అనంతపురం సెప్టెంబరు 26 ప్రభాతవార్త

చలన చిత్ర రంగంలో కనీవిని ఎరుగని రీతిల పవన్ కళ్యాణ్ పవర్ స్టార్ హీరో ఓసి సినిమా విడుదలైన మొదటిరోజునే రికార్డు బద్దలకొట్టి అత్యధిక కలెక్షన్ వసూలై సినీ చరిత్ర తిరగరాశాడని అభిమానులు కేక్ కట్ చేసి శుక్రవారం సంబరాలు చేసుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు భవాని కుమార్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి పండుగ వాతావరణంలా సినిమా విడేదలను బాణసంచాలను పేల్చి అభిమానులు ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ అభిమానులు చంద్రమౌళి, రాష్ట్ర చిరంజీవి అభిమా నుల ఉపాధ్యక్షుడు అంగడి చలపతిలు మాట్లాడుతూ జిల్లా నివాసి అయిన దర్శకుడు సుజిత్ అభినందనలు తెలియజేస్తున్నామనానరు. ఈ కార్యక్రమంలో చరణ్ ఫ్యాన్స్ జిల్లా అధ్య క్షుడు ఇమామ్ హుసేన్, జిల్లా నాయకులు జగదీష్, లక్ష్మి ప్రసాద్, జె.కె. రమేష్, ఆరీఫ్, శామీర్, జనసేన నాయకులు సాయి చందర, సురేష్, విజ య్ నేత్ర, శీనా, రాము, చిరంజీవి భార్గవ్ సాగర్ వెంకీ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డిజిపిని కలసిన అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మినారాయణ

డిజిపికి పుష్ప గుచ్చం అంది స్తున్న ఎంపీ అంబికా లక్ష్మినారాయణ

శ్రీ సత్యసాయి జిల్లా, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధి:

రాష్ట్ర డి జి పి హరీష్ కుమార్ గుప్తాను అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శుక్రవారం మంగళగిరి గుంటూరు జిల్లా లో రాష్ట్ర డైరెక్టర్ జనరల్ కార్యాలయంలో ఎంపీ డీజీపీని కలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా విషయాలను డి జి పి కి వివరించినట్లు తెలియజేశారు. ఎంపీ మాట్లాడుతూ రాష్ట్రం , ఉమ్మడి అనంతపురంజిల్లా లో డి జి పి బాధ్యతలు చేపట్టిన తర్వాత శాంతి భద్రతల పర్యవేక్షణ, నూతన టెక్నాలజీ మరియు సాఫ్ట్వేర్ ని ఉపయోగించి సత్వరం ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా డి జిపికి అభినందలు తెలియజేయడం జరిగిందన్నారు. మన రాష్ట్రంలో ముఖ్యమ ంత్రి చంద్రబాబు నాయు డు, హోంమంత్రి ప్రజల సమస్యలనుసత్వరం పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నారని తెలియజేయడం జరిగిందన్నారు.

సరికొత్త టెక్నాలజీ మీద అవగాహన పెంచుకోండి

జేఎన్టీయూ విసీ సుదర్శన రావు

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న విసీ సుదర్శన రావు.

సాంస్కృతికార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థినులు

అనంతపురం, సిటీ, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

ప్రతి విద్యార్థి సరికొత్త టెక్నాలజీ మీద అవగాహన పెంచుకోవాలని జేఎన్టీయూ విసీ సుదర్శన రావు సూచించారు. జేఎన్టీయూఏ పరిధిలోని అన్ని విభా గాల ప్రెషర్స్ డే 2025 ను శుక్రవారం ఎన్టీఆర్ ఆడిటోరి యంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేఎన్టీ యూఏ ఇంజినీరింగ్ కళాశాల 79 సంవ త్సరాలు చరిత్ర కలిగిన కళాశాల అని, జె.ఎన్.టి. యూని వర్సి టీఏలో చదవడం ఒక వరం అని, ఇక్కడ చదువుతున్న విద్యార్థులు జూనియర్లు, సీనియర్లు అనే తారతమ్యం లేకుండా అందరు కలిసి మెలసి ఉండాలని సూచించారు. విద్యార్థి దశలో ఇంజినీరింగ్ చదివే సమయం చాలా విలువైన దని, మంచి నడవడికతో కలిసిమెలసి ఉండాలని, ఎప్పటికప్పుడు కొత్త విషయాల మీద పరిశోధనలు చేస్తూ తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచిం చారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య మాట్లాడుతూ భవిష్యత్ లో విద్యార్థులు ఉద్యోగార్జనే ధ్యేయంగా కాకుండా ఉద్యోగాలను కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ,విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నా రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. వసుంధర,ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ మంజుల,యూనివర్సిటీ డైరెక్టర్లు, కళాశాల , కళాశాల సీనియర్ ఆచార్యులు, కళాశాల హెచ్ఓడి లు, భోధన భోధనేతర సిబ్బంది తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

అడవులు వన్యప్రాణుల సంరక్షణపై పంచ సూత్రాల వర్క్ షాప్

మాట్లాడుతున్న సిఎఫ్ యశోద బాయి

బుక్కపట్నం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

మండల కేంద్రంలో అటవీ శాఖ కార్యాలయ ప్రాంగణం నందు అడవులు వన్యప్రాణుల సంరక్షణపై పంచ సూత్రాల వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సి ఎఫ్ యశోద బాయి, డి ఎఫ్ ఓ చక్రపాణిలు ముఖ్య అతిథులుగా హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడవులు అగ్ని ప్రమాదాలకు గురి కాకుండా ఎలా సంరక్షించుకోవాలి, సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. వన్యప్రాణుల సంరక్షణ గురించి తెలుపుతూ ఆవాస ప్రాంతాల్లోకి వచ్చిన వాటిని ఎలా సంరక్షించాలి, ఎవరి సహాయం తీసుకోవాలి, బంధించిన వాటిని తిరిగి అటవీ ప్రాంతంలోకి చేర్చడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. అడవుల్లో నివసించే వన్యప్రాణులు క్రూర జంతువుల నుండి ప్రజలకు వచ్చే ఇబ్బందులు, వాటి నుండి ప్రజలను ఎలా కాపాడాలి, తదితర విషయాలను సిబ్బందికి తెలియ జేశారు. శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా ఉన్న అటవీ భూముల సంరక్షణ, ఒక అడుగు నేల సైతం అన్యాక్రాంతం కాకుండా సర్వే నిర్వహించి భూముల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను కులంకుశంగా వివరించారు. తక్కువ స్థలంలో ఎక్కువ చెట్లు నాటి ఎక్కువ ఆక్సిజన్ ను ఉత్పత్తి చేయడంపై ఆకిరా మియా పద్ధతి గురించి వివరించారు. ఈ సందర్భంగా గంగదారి, రాగి , మర్రి, జమ్మి, వెదరు, ఉసరి, మునగ వంటి మొక్కలను స్వయంగా నాటారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓలు శ్రీనివాసులు, గురు ప్రభాకర్, ఎఫ్ ఆర్ వో డబ్ల్యూ యామిని సరస్వతి, శ్రీనివాసుల రెడ్డి, గుర్రప్ప, డిప్యూటీ రేంజ్ అధికారి హుస్సేనప్ప లతోపాటు జిల్లా అటవీ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

పివికెకె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఘనంగా ఫ్రెషర్స్ డే

- ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆనంద్ - విద్యార్థులకు ప్రేరణ కలిగించిన కలెక్టర్ ప్రసంగం

జిల్లా కలెక్టర్ ఆనంద్‌ను సన్మానిస్తున్న బాలాజీ విద్యాసంస్థల అధినేత పివి కృష్ణకిషోర్

విజేతలకు బహుమతులు అందచేస్తున్న బాలాజీ విద్యాసంస్థల అధినేత పల్లె వెంకటకృష్ణకిషోర్

అనంతపురం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురంలోని పివికెకె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఫ్రెషర్స్ డే ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థి జీవితం అనేది కేవలం చదువు, పరీక్షలు మాత్రమే కాకుండా మిత్రులు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక సేవ వంటి వాటిలో కూడా పాల్గొనాలన్నారు. మనం ఏ కోర్సు చదివాం, ఏ సబ్జెక్ట్ ఎంచుకున్నాం అన్నదాని కన్నా, మనం ఎంత కష్టపడ్డాం, ఎలాంటి లక్ష్యాలను చేరుకున్నాం, సమాజానికి ఎలాంటి సేవ చేశాం అనేవే ముఖ్యమన్నారు. ఇంజనీరింగ్‌తో పాటు సివిల్ సర్వీసెస్, యూపిఎస్‌సి వంటి అత్యున్నత లక్ష్యాలను కూడా సాధించే దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కళాశాల చైర్మన్ డాక్ట్ కిషోర్ పల్లె మాట్లాడుతూ ఇంజనీరింగ్ అంటే పుస్తకాలలోని ఫార్ములాలు మాత్రమే కాదని, ఆలోచన, సృజనాత్మకత, క్రమశిక్షణ, కృషి కలిసిన ప్రయాణమన్నారు. మీరు కొత్త ఆలోచనలు తెచ్చినప్పుడు, సమస్యలను పరిష్కరించినప్పుడు, మీరు కేవలం మీ కెరీర్‌ను కాకుండా, ఈ సమాజాన్ని కూడా మార్చే శక్తిగా మారతారని ఆయన తెలిపారు. అలాగే కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రమేష్‌బాబు మాట్లాడు తూ విద్య అనేది కేవలం ఉద్యోగానికి దారి చూపించేది మాత్రమే కాదని మనిషిని మలిచే శక్తి అని విద్యార్థులు ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకొని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఆయన తెలియచేశారు. అనంతరం ఫ్రెషర్స్ డే ఉత్సవాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలతో అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో కేరళ మాజీ డిజిపి శంకర్‌రెడ్డి, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, డీన్ డాక్టర్ సంతోష్‌కుమార్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ దీప్తి జోర్దానా, ఏఓ మనోహర్‌రెడ్డి, డిప్లొమా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైభవ్, శ్రీబాలాజీ ఎం.బి.ఏ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్బారావ్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని అంశాల పురోగతి సాధించాలి

బాల్య వివాహాలు నిర్మూలించాలి జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

హాజరైన ఐసిడిఎస్ అధికారులు అంగన్వాడిలు

పుట్టపర్తి(కలెక్టరేట్), సెప్టెంబరు 26, ప్రభాతవార్త

అంగన్వాడి కేంద్రాలలో జరిగే అన్ని కార్యక్రమాల్లో పురోగతిని చూపి జిల్లాను ముందంజలో ఉండేలా ప్రగతిని చూపాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ అధ్యక్షతన మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ యొక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. తొలుత ఐసిడిఎస్ పిడి ప్రమీల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మహిళాభివృద్ధి సంక్షేమ శాఖ యొక్క ప్రగతిని కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ మాట్లాడుతూ బాధ్యతగా పనిచేయాలని కచ్చితంగా క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని సిడిపిఓ లకు సూపర్వైజర్లకు ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాలలో వచ్చు పిల్లలకు చదువు చెప్పి సమయానికి పౌష్టికాహారం అందించాలన్నారు. పౌష్టిక ఆహారం సరఫరాలో ఏవైనా నోట్లు పాట్లు ఉంటే వెంటనే సరి చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో ఉద్యాన మొక్కలను నాటి పెంచాలని పిల్లలకు మంచి కూరగాయల కూరలను పంపిణీ చేయాలని పౌష్టిక ఆహారాన్ని అందించాలని అన్నారు. పౌష్టికాహారం సరఫరా విషయంలో ప్రతినెల కరెక్ట్ సమయానికి అంగన్వాడి కేంద్రాలకు చేరాలా చూడాలన్నారు. ప్రతి సెంటర్ నందు ఆకుకూరలను, కాయగూరలను ను పెంచేలాగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా ప్రతి ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంగన్వాడి వర్కర్స్ తల్లిదండ్రులకు పిల్లలకు పౌష్టికాహారం యొక్క ఆవశ్యకతను తల్లిదండ్రులకు తెలియజేయాలని, అంతేకాకుండా బాల్య వివాహాలు జరగకుండా విరివిగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, టీనేజ్ ప్రెగ్నెన్సీలో బాగా తగ్గించాలని తెలియజేశారు. ప్రతినెల మహిళాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ పైన సమీక్ష సమావేశం జరుగుతుందని, సమీక్షించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి ప్రమీల, సిడిపివోలు నాగమల్లేశ్వరి, రాధిక, జయంతి, శాంతా లక్ష్మి, ధనలక్ష్మి, కవిత, గాయత్రి, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ గీతాబాయి, డిసిపిఓ మహేష్, డిసిపియు సిబ్బంది ఓఎస్సీ సిబ్బంది పాల్గొన్నారు.

ముప్పై ఏళ్ల తర్వాతైనా బీసీల ముచ్చట తీరేనా..!

దడియాల ఆదినారాయణ

యాడికి(తాడిపత్రి), సెప్టెంబరు 26, ప్రభాతవార్త: యాడికి మండలంలోని తెలుగు దేశం పార్టీకి స్థిరమైన సాంప్రదాయ ఓటు బ్యాంకు ఉండటం, అందులో బీసీ సామాజిక వర్గాల ప్రాధాన్యత బలంగా ఉండటం కాదనలేని వాస్తవం. ప్రత్యేకంగా బీసీల పార్టీ అని చెప్పుకునే తెలుగు దేశానికి ఇప్పటి వరకు బీసీ నాయకులు ఎవరూ మండల అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టలేదు.దాదాపు 33 ఏళ్లుగా యాడికి మండలంలో కమ్మ, రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారే సారథ్యం వహిస్తూ వచ్చారు. ప్రస్తుతం కార్యకర్తల అభిప్రాయ సేకరణ ద్వారా పార్టీ మండల కన్వీనరును ఎంపిక చేస్తుండగా, బీసీ సామాజిక వర్గానికి చెందిన దడియాల ఆదినారాయణకు మెజారిటీ కార్యకర్తల ఆదరణ లభించినట్లు ఆ పార్టీ శ్రేణుల్లో అభిప్రాయం వ్యక్తమవుతోంది. 2010 నుంచి పార్టీని అంటిపెట్టుకున్న దడియాల ఆదినారాయణ యాదవ సామాజిక వర్గానికి చెందినవారు కాగా, ఒకసారి ఎంపీటీసీ సభ్యులుగా కూడా ఎన్నికయ్యారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన దడియాల ఆదినారాయణను కన్వీనరుగా ఎంపిక చేస్తుండటం పట్ల సర్వత్రా సదా భిప్రాయం వ్యక్తమవుతోంది. పార్టీ ప్రారంభం నుంచి ఇప్పటి వరకు 8 మంది తెదేపా మండల కన్వీనర్లుగా వ్యవహరించగా రూపునేని వెంకట్రామయ్య ఒక్కరే మండల కేంద్రానికి చెందిన వారు కావడం గమనార్హం. ప్రస్తుతం మరో సారి మండల కేంద్రానికి చెందిన ఆదినారా యణకు ఆ బాధ్యతలు చేపట్టే అవకాశం రావడం, ప్రత్యర్థి పార్టీ మండల కన్వీనరు కూడా బీసీ సామాజిక వర్గానికి చెంది నవారు కావడంతో సమీకరణలన్నీ చక్కగా కుదిరాయని స్థానికులు భావిస్తున్నారు. అయితే పార్టీ పెద్దల నిర్ణయం ఏ విధంగా ఉందనేది వేచి చూడాల్సిందే.

నవరాత్రి ఉత్సవాల్లో మహిళా భక్తుల ఆనంద హేల : కిక్కిరిసిన ఆలయాలు

పాత ఊరు శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు ఊరు శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు

శివకోటిలో శ్రీ లలిత కామేశ్వరి అమ్మవారు

హెచ్ఎల్సీ కాలనీ లోని కొల్లాపూర్ మహాలక్ష్మి ఆలయంలో అమ్మవారు అలంకరణ

రేణుకా ఎల్లమ్మ

అనంతపురం, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త బ్యూరో)

అనంతపురం నగరంలోని వివిధ ఆలయాలు నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అమ్మవారిని ప్రత్యేక అలంకరణతో అలంకరించారు.శ్రీ శ్రీ శృంగేరి శంకర మఠం, అనంతపురం లో శ్రీ శారద పరమేశ్వరి మోహిని అలంకరణలో భక్తులకు సాక్షాత్కరించారు. యాగశాలలో అధర్వ శీర్ష హోమం, శ్రీ లలితా సహస్రనామావళి త్రిశతి క్రిమి క్రిమి సంహారక సూక్త హోమం వేద పండితులు నిర్వహించారు. పూర్ణాహుతి అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు ..సాయంత్రం అమ్మవారికి ఊంజల సేవ రథోత్సవము సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. హెచ్ ఎల్ సి కాలనీలోని కొల్లాపూర్ మహాలక్ష్మి ఆలయంలో అమ్మవారిని మహాలక్ష్మి దేవి అలంకరణ భక్తులను ఆకట్టుకుంది.

అలాగే ఉమా నగర్.లోని .శ్రీ రేణుక యల్లమ్మ దేవాలయం లక్ష్మీ కాసుల.తో అలంకారం భక్తులకు దర్శనమి చ్చారు. నగరంలోని పాత ఊర్లో ఊరిలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవ దేవి జీవిత చరిత్ర రూపంలో భక్తులకు సా క్షాత్కరిం చారు.కాగా శివకోటి దేవస్థానంలో శరన్నవరాత్రులలో శ్రీ లలితా శివకామేశ్వరి దేవి సమేత శ్రీ శివ కామేశ్వర స్వామి శ్రీ మండపంలో లలితా దేవి గా దర్శనం. ఇచ్చారు. నగరంలో ఒకటో రోడ్డు లోని శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయంలో అ